




నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 27, నవంబర్ 2024 16 పేజీలు

# ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి**
**మంత్రులు, ఇన్చార్జి మంత్రులు జిల్లా కలెక్టర్లు, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 26**

**వానకాలం ధాన్యం సేకరణ పై మంగళవారం అయన న్యూఢిల్లీ నుండి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం సేకరణకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నదని, ధాన్యం సేకరణలో భాగంగా అకాల వర్షాల వల్ల రైతుల ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలును సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.**

ముఖ్యంగా నిర్దేశించిన సమయంలో ధాన్యాన్ని సేకరించడం తోపాటు, కొనుగోలుకు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనడం, రైతులకు బోనస్ చెల్లించడం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలన్నారు. సన్న ,దొడ్డు ధాన్యాలను గుర్తించడంలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఈ విషయంలో స్పష్టత ఉండాలని, ఈ బాధ్యతను ఆయా కేంద్రాల వారిగా అధికారులకు ఇన్చార్జి బాధ్యత అప్పగించాలన్నారు. ధాన్యం కొనుగోలులో ఎక్కడైనా మిల్లర్లు, లేదా దళారీలు ఆక్రమణలు ఇచ్చినట్లయితే అవసరమైతే జిల్లా కలెక్టర్లు కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ఈనెల 30 లోపు సన్నధాన్యానికి చెల్లించే బోనస్ మొత్తాన్ని చెల్లించాలని, అలాగే కొన్ని జిల్లాల్లో గన్ని బ్యాగులపై వస్తున్న సమస్య పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక రిపోర్ట్ తయారుచేసి సమస్యను వెంటనే తీర్చాలన్నారు. ఇన్చార్జి మినిస్టర్లు, జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల, వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసి ధాన్యం కొనుగోలు సమస్యలను పరిష్క రించాలన్నారు. ఉమ్మడి జిల్లాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ధాన్యం సేకరణ పై రిపోర్ట్లు తీసుకోవాలని



2 లో..

# జాడలేని అభివృద్ధి నిధులు

**వేతనాల నుంచి వెచ్చిస్తున్న వైద్యాధికారులు**
**పీహెచ్‌సీలో లోపిస్తున్న నిర్వహణ**
**గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం**
**అవస్థలకు గురవుతున్న రోగులు**




భువనగిరి, ప్రభాతవార్త : కార్పొరేట్ స్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూపురేఖలు మారుస్తున్నట్లు పాలకులు ప్రకటనలు చేస్తున్నప్పటికి ఆచరణలో మాత్రం కనుచూపు మేర కార్యాలయాల నిర్వహణకు కాసులను విడుదల చేయడం లేదు. గత రెండేండ్లుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల



**తగ్గుతున్న ఉష్ణోగ్రతలు**
**తగ్గిన విద్యుత్తు వాడకం**
**మూలనపడ్డ కూలర్లు, ఏసీలు**
**స్వెట్టర్లు, మంకీ క్యాప్‌లకు పెరిగిన డిమాండ్**

# గజ గజ

## పంజా విసురుతున్న చలి

2 లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట :** చలి పంజా విసురుతుంది. నాలుగైదు రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు కూడా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినట్లు పేర్కొన్నారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. చలి తీవ్రత పెరగడంతో ప్రజలు గజ్జున వణుకుతున్నారు. కూలర్లు, ఏసీలు మూలనపడ్డాయి. తిరిగి వేసవికాలంలోనే వాటిని ఉపయోగించనున్నారు. విద్యుత్తు వినియోగం కూడా తగ్గింది. రాత్రి వేళల్లో ఫ్యాన్లు కూడా వేసుకొని పరిస్థితి. బిర్రుగా రెండు దుప్పట్లు కప్పుకుంటే తప్ప చలి నుండి తట్టుకునే పరిస్థితి ఏర్పడింది. మందపు బ్లాంకెట్ కొనుగోలు చేసుకుంటున్నారు. చలి నుండి తట్టుకునేందుకు కావలసిన చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గి చలి తీవ్రత పెరుగుతుంది.



# యాదాద్రి జిల్లాలో డ్రగ్స్ కలకలం


2లో...

**24 కోట్ల విలువ చేసే 120 కిలోల నిషేధిత ఎఫిడ్రె న్, మేఫీ డ్రోన్ సింథటిక్ డ్రగ్స్ పట్టివేత**
**ముగ్గురు ముఠా సభ్యులు అరెస్టు,**
**2 హుండై వర్ణ కార్లు ,4 మొబైల్ ఫోన్లు స్వాధీనం**
**పరారీలో అయిదుగురు వ్యక్తులు**
**వివరాలు వెల్లడించిన డిసిపి రాజేష్ చంద్ర**

# గజ గజ వణుకుతున్న జనం

(మొదటి పేజీ తరువాయి..)

పగటి సమయంలో కూడా చల్లటి గాలులు వీస్తున్నాయి. దీంతో చలి ప్రభావానికి ప్రజలు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనంపై వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రాత్రి 7 దాటిందంటే చలి తీవ్రత పెరుగుతుంది. కార్లు తదితర వాహనాల్లో రాత్రి వేళల్లో ఏసీ కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మునుముందు మరింత ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఎంతో మంది జనం దగ్గు, జలుబు బారిన పడుతున్నారు. పలువురు జ్వరాలకు గురవుతున్నారు. ఆరోగ్యంపై చలి పంజా ప్రభావం చూపుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జనం చలికి వణికి పోతున్నారు. ముఖ్యంగా ఈ చలికి వృద్ధులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. రెండు సంవత్సరాల లోపు పిల్లలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎంత జాగ్రత్తలు తీసుకుంటే అంత మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం లేవగానే దుప్పటి తీస్తే చలి కొరికేస్తుంది. ఎంతోమంది చలిమంటలు వేసుకుంటున్నారు. డిసెంబర్, వచ్చే జనవరి మాసాల్లో మరింత చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. జ్వరాలు, దగ్గు, జలుబుతో ఎంతోమంది ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. చలి వాతావరణంలో పిల్లలపై ఎక్కువగా వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని డాక్టర్లు అంటున్నారు. హైపో థెర్మియా అంటే శరీరము చల్లబడడంతో సమస్యలు వస్తాయంటున్నారు. అందుకే పిల్లలు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. చలికాలంలో పిల్లల్లో ఆకలి సైతం మందగిస్తుంది. ఈ క్రమంలో పిల్లలు మరింత నీరసపడిపోతారు. వారి చర్మం కూడా ఎండిపోతుంది. దురద పెరుగుతుంది. పెదాలు పగిలి మంటతో బాధపడతారు. అంతేకాకుండా ఆస్తమా ఉన్నవారు చలి బారిన పడితే మరింత ఎక్కువవుతుంది. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కూడా దాడి చేసే ప్రమాదము పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. అనారోగ్యానికి గురైతే వెంటనే ఆసుపత్రులకు వెళ్లాలని డాక్టర్లు సూచిస్తున్నారు. గోరువెచ్చని నీరు తాగాలని సూచిస్తున్నారు. చలిగాలి చెవుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటున్నారు. వెచ్చని దుస్తులు ధరించి చలి బారి నుండి బయటపడాలంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చలి తీవ్రతకు తట్టుకునేందుకు డాక్టర్లు పలు సూచనలు ఇస్తున్నారు. వృద్ధులు, పిల్లలు ఇళ్లకు పరిమితం కావడం మంచిది అంటున్నారు. చలికాలంలో ఉదయం ఎనిమిది గంటలకు ముందు, సాయంత్రం 6 గంటల తర్వాత పిల్లలను బయట తిప్పవద్దన్నారు. ఇంట్లో పెద్ద వాళ్లకు దగ్గు జలుబు ఉంటే చిన్న పిల్లలకు దూరంగా ఉండాలి. లేకపోతే మాస్కు ధరించాలి. దగ్గు జలుబుతో పాటు జ్వరం వస్తే పిల్లల డాక్టర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఆస్తమా ఉన్న పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలి. కూల్ డ్రింక్స్, స్వీట్స్, ఐస్ క్రీములు తినకూడదు. ఈనెల 16 నుంచి ఉష్ణోగ్రతలు తగ్గుతూ వస్తున్నాయి. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో కనీస ఉష్ణోగ్రత 16 డిగ్రీలు సెల్సియస్ ఉండగా గరిష్ట ఉష్ణోగ్రత 28 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. ఈనెల 18న సూర్యాపేట జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రత 18 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా గరిష్ట ఉష్ణోగ్రత 30 డిగ్రీల సెల్సియస్ నమోదయింది. ఈనెల 25న కనిష్ట ఉష్ణోగ్రత 16 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా గరిష్ట ఉష్ణోగ్రత 29 డిగ్రీల సెల్సియస్ నమోదు అయింది. ఏది ఏమైనప్పటికీ రాత్రి వేళల్లో బయటికి వెళ్లాలంటే జనం జంకుతున్నారు. చలిగా లు లు కూడా వీస్తుండడంతో ప్రజలకు ఏమి పాలు పోవడం లేదు. చలికాలం నుండి గట్టెక్కేందుకు అన్ని రకాల చర్యలను, జాగ్రత్తలను తీసుకుంటున్నారు. ప్రయాణాలు కూడా తగ్గించుకుంటున్నారు. ఉదయం 8 గంటల తర్వాత ప్రయాణాలు ప్రారంభించి సాయంత్రం ఆరులోపు ఇంటి ముఖం పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం చేయలేని పరిస్థితి ఏర్పడింది.

# యాదాద్రి జిల్లాలో డ్రగ్స్ కలకలం





భువనగిరి రూరల్ నవంబర్ 26 (ప్రభాతవార్త):

భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేసి తరలిస్తున్న ముఠాను తెలంగాణ నార్కొటిక్ బ్యూరో ,రాచకొండ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు చేసి. 24 కోట్ల విలువ చేసే 120 కేజీల నిషేధిత ఎఫీడ్రెన్, మెఫిడ్రోన్ సింథటిక్ డ్రగ్ ను గత మూడు నెలలు నుండి నిఘా వేసి పట్టుకున్నట్లు భువనగిరి డిసిపి ఎం రాజేష్ చంద్ర వెల్లడించారు. మంగళవారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు . ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ యాదగిరిగుట్ట మండలంలోని రామాజీ పేట గ్రామ శివారులో ఉన్న శ్రీ యాదాద్రి లైఫ్ సైన్సెస్ కెమికల్ ఫ్యాక్టరీ (ఫార్మా ఫార్మా స్యూటికల్ )లో తయారు చేసి యాదగిరిగుట్ట నుండి ముంబైకి తరలిస్తుండగా ముందస్తు సమాచారంతో పోలీసులు గూడూరు టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తూ డ్రగ్స్ సరఫరా చేస్తున్న వాహనాలను గుర్తించి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకొని విచారించగా చిన్న కందుకూరు గ్రామానికి చెందిన నేతి కృష్ణ రెడ్డి, ముంబై పట్టణ కేంద్రానికి చెందిన ఫైజాన్ అహ్మద్, అడ్డ గూడూరు మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన చెపురి సునీల్ (డ్రైవర్) లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.



వీరితోపాటు కెమికల్ ఫ్యాక్టరీ యజమాని వాసుదేవ్ చారి కంపెనీలో పని చేస్తున్న బాను ప్రసాద్ ,సల్మాన్ షేక్ దోల (ముంబై) ,సత్యనారాయణ (కెమిస్ట్రీ) ఐదు గురు నిందితులు పరారీలో ఉన్నారని ,పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగుతున్నట్లు డీసీపీ రాజేష్ చంద్ర వెల్లడించారు. డ్రగ్స్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఏమైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.ఈ సందర్భంగా డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు చేసిన అధికారులు ఇన్స్పెక్టర్ పి.రమేష్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ జయరాజు, నవీన్ కాంత్, కానిస్టేబుల్ మధు, శుభం, ఉదయ్, లను అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నిషేధిత డ్రగ్స్ ను ఇతర ప్రాంతాలలో తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డ ముఠా సంఘటన మంగళవారం చోటు చేసుకోవడంతో కలకలం నెలకొన్నది. నిత్యం ప్రజలు రద్దీగా తిరిగే ప్రాంతంలో మూతబడ్డ కెమికల్ ఫ్యాక్టరీ నుంచి అత్యంత భయంకరమైన నిషేధిత డ్రగ్స్ ను గుట్టు చప్పుడు కాకుండా తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్న సంఘటన పట్ల పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి పూర్తిస్థాయిలో కూపీ లాగేందుకు దర్యాప్తును ముమ్మరం చేశారు. సోమవారం రాత్రి చోటు చేసుకున్న సంఘటన నుంచి మొదలుకొని డ్రగ్స్ సరఫరా చేసిన ముఠా ఎక్కడి నుంచి ఎలా ఎవరి ద్వారా ఇతర ప్రాంతాలకు ఎగుమతి ఎలా చేస్తున్నారో కూపీ లాగడంతో పాటు ఈ వ్యవహారం ఎన్ని రోజుల నుంచి కొనసాగుతుందోనన్న కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు జనవరి నుండి ఫైన్ రైస్ ఇవ్వాలని నిర్ణయించిందని ఎందుకు 36 లక్షల మెట్రిక్ టన్నుల రైస్ అవసరమని ఇదివరకే గుర్తించడం జరిగిందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్లు 36 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణ పై దృష్టి సారించాలి ఈనెల 30న మహబూబ్నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పండుగ నాటికి ధాన్యం కొన్న రైతులకు పూర్తిగా చెల్లింపులు చేయడం, సన్నధాన్యానికి ఒక రూపాయి కూడా బాకీ లేకుండా బోనస్ చెల్లించడం వంటివి పూర్తి చేయాలని, ఆ వేడుకల్లో ఈ విషయాన్ని గొప్పగా ప్రస్తావించేలా జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ధాన్యం సేకరణ పై సమీక్షించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ వాన కాలం ధాన్యం సేకరణకై చేపట్టిన ప్రత్యేక చొరవ, సన్నధాన్యానికి ఇస్తున్న బోనస్, తదితర వివరాలను విస్తృతంగా ప్రజలకు మాధ్యమాల ద్వారా తెలియజేసే ఏర్పాటు చేయాలని సమాచార శాఖ మంత్రిని ఆయన కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ డిఎస్ చౌహాన్, తదితరులు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరీష్, డిఎస్ఒ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు

# జాడలేని అభివృద్ధి నిధులు

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహణకు ప్రభుత్వం విడుదల చేసిన అభివృద్ధి నిధులకు జాడ లేకుండా పోయింది. గత్యంతరం లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులను నిర్వహిస్తున్న వైద్యాధికారులే తమకు నెలవారీగా వచ్చే వేతనాల నుంచే ఆసుపత్రి నిర్వహణకు వెచ్చించాల్సిన దుస్థితి దాపురించింది. దీంతో గ్రామీణ ప్రాంతాలలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యాధికారులు జిల్లా కేంద్రాలలోని ఏరియా ఆసుపత్రులతో పాటు రాజధానిలో కొనసాగుతున్న ఉస్మానియా, గాంధీ ఇతర ఆసుపత్రుల్లో బదిలీ చేయించుకునేలా విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఆరోగ్య కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పనకు గత కొంతకాలంగా చిల్లిగవ్వ ప్రభుత్వం నుంచి విడుదల చేయకపోతుండడంతో వైద్యాధికారులు పడరాని పాట్లు పడుతూ ఆసుపత్రి ఆవరణలో అపరిశుభ్రత లేకుండా తొలగిస్తున్నారు. నిత్య సమస్యల లోగిళ్ళ నడుమ నలిగిపోతున్న వైద్యాధికారులకు అదనపు ఆర్థిక భారం సమస్యల నుంచి విముక్తి కల్పించాల్సిన జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారులు నిధుల విడుదలపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని జిల్లా స్థాయిలోని వైద్యఆరోగ్యశాఖ అధికారులను సంప్రదిస్తే గత కొంతకాలంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు విడుదల కావాల్సిన ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి నిధులు ప్రభుత్వం నుంచి విడుదల కావడం లేదన్న మాట వాస్తవమేనని అంగీకరిస్తున్నారు. ఇటీవల జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేస్తున్న సందర్భంలో పీహెచ్సీలలో పరిసరాలను శుభ్రంగా లేకపోతుండడంతో స్థానిక వైద్యసిబ్బంది తాకీదులు అందుకోవాల్సి న వాతావరణం నెలకొనడంతో తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.కాగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పీహెచ్సీను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడంతో పాటు విద్యుత్సౌకర్యం, ఇతర పరికరాలలో తరుచూ కొనుగోలు చేయాల్సి న వాతావరణం నెలకొన్నా గత రెండేండ్లుగా అభివృద్ధి నిధులు నిలిచిపోవడంతో తాము ఎక్కడ ఎలా అప్పులు చేసి ఆసుపత్రులను నిర్వహించాలో తెలియని గందరగోళం నెలకొందని, పేరు వెల్లడించడానికి నిరాకరిస్తున్న జిల్లా పరిధిలోని వైద్యాధికారులు తమ గోడును ప్రభాతవార్త ముందు వాపోతున్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ పరిధిలో 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 166 పల్లెదవాఖానాలు, 81 ఉపకేంద్రాలు, 24 గంటల పాటు వైద్యసేవలు అందించే 14 కేంద్రాలు కొనసాగుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యేండ్ల తరబడి నుంచి నిలిచిపోయిన ఆసుపత్రుల అభివృద్ధి నిధుల బకాయిలను విడుదల చేసి వైద్యాధికారులపై పడే ఆర్థిక భారాన్ని ఏ మేరకు తొలగించి పీహెచ్సీల రూపురేఖలను మార్చేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపుతారో వేచి చూడాల్సి ందే.

# గ్రామాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 26:*

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం అనుముల మండలంలోని పంగవనుకుంట గ్రామంలో 20 లక్షల రూపాయల గ్రామీణ ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న గ్రామపంచాయతీ కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమని గత కాంగ్రెస్ ప్రభుత్వం లోని అన్ని గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించిన విషయం గుర్తు చేశారు. గత పదివేల టిఆర్ఎస్ పాలనలో గ్రామీణ ప్రాంత అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. వచ్చే ఐదేళ్లలో గ్రామపంచాయతీలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుజాత, పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్,



పంచాయతీరాజ్ డిఈ రామాంజనేయులు, ఏఈ సైదులు, ఇన్చార్జి ఎపిఓ ప్రవీణ్, తేరా రంగారెడ్డి, నాగార్జున రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు బాగుండాలంటే మంచి విత్తనాలు వాడాలి

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 26:*



రైతులు బాగుండాలంటే మంచి విత్తనాలను వాడాలని 12 మెట్ల కిన్నెర కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్య నూజివీడు సీడ్స్ లిమిటెడ్ మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ రాములు అన్నారు. మంగళవారం అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన మెగా ఫీల్డ్ విజిట్లో కంపెనీ తరఫున పాల్గొని వారు మాట్లాడారు. వ్యవసాయ రంగంలో ఐదు దశాబ్దాల పరిశోధన అనుభవం కలిగిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్ తెలంగాణ రైతుల కోసం కొత్తరకం వరి విత్తనం ఎన్ పి 9359 9 సంధ్యను పరిచయం చేసిందన్నారు. ఇది సన్న బియ్యం రకమని ఈ విత్తనాన్ని సాగు చేస్తే పంట 130 నుంచి 135 రోజుల్లో కోతకు సిద్ధమవుతుందని అధిక దిగుబడిని ఇవ్వడంతో పాటు, అగ్గి తెగులును బాగా తట్టుకుంటుందని, ఖరీఫ్, రబి రెండు సీజన్లకు నూజివీడు సీడ్స్ వారి కొత్త వరి వంగడం అనుకూలంగా ఉంటుందని, చలితో పాటు అధిక వేడిని కూడా తట్టుకుంటుందని యాసంగిలోనూ సాగు చేయొచ్చు అన్నారు. గింజ బరువు కూడా ఎక్కువగా ఉంటుందని, రైతుకు అదనపు లాభం కూడా వస్తుందని అన్నారు. అనంతరం మొగులయ్య సంధ్య వరి విత్తనం పనితీరు, ప్రయోజనాల గురించి వివరిస్తూ పాటలు పాడారు. కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ ఎం. సైదులు, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ బాలకృష్ణ , నరసింహా, మార్కెటింగ్ ఆఫీసర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇతర మార్కెటింగ్ సిబ్బంది, పంపిణీదారులు, రైతులు పాల్గొన్నారు.

# తక్షణమే మాదిగలకు హోం మంత్రి పదవి ఇవ్వాలి

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 26:*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మాదిగలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా ఏ ప్రభుత్వాలు చేయని మోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తుంది. రాష్ట్రం లో మాదిగల జనాభా లెక్కల ప్రకారం తక్షణమే మాదిగలకు హోం మంత్రి పదవి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం హాలియాలో నిర్వహించిన విద్యార్థుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 01 వ తేదీన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును ప్రతి రాష్ట్రం అమలు చేయాలని అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 లోపు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, ఈ విద్యా సంవత్సరంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి ప్రతి మాదిగ బిడ్డకు న్యాయం జరిగే విధంగా రాష్ట్ర



ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కమిషన్ తో కాలయాపన చేయకుండా మాదిగలను మోసం చేయాలని చూస్తే వచ్చే స్థానిక , పంచాయతీ , మున్సిపల్ , ఎన్నికలలో రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు ఆదిమల్ల శ్రీనివాస్ , ముదిగొండ శివ కుమార్ , పట్నం విజయ , తెలకపల్లి శివ , కొండ మహేందర్, తక్కెలపల్లి నిత్య , కొండల్ రాకేష్ జస్వంత్ కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బడికి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

*నిడమనూరు 26 ప్రభాత వార్త*



నిడమనూరు మండలంలో ముప్పారం గ్రామపంచాయతీలో బడి పిల్లలకు దారి లేక ఇబ్బందులు పడుతుంటే పాఠశాలకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 15 లక్షలు అప్రోచ్ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ జెడ్పిటిసి రామేశ్వరి, మట్టా రెడ్డి, కొండ శ్రీనివాస్ రెడ్డి, వల్లభ రెడ్డి, శివ మారయ్యా, మైసయ్యా, కోట్ల సైదయ్యా, వెంకటరమణ కంచి పాపయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 26*

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ శీది, శీగి, తీది,మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా,హిల్ కాలనీ బస్టాండ్ ఆవరణలో,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించిన, నాయకులు, ఆదాస్ విక్రమ్ మాదిగ, మంద కిషోర్, మత్స్య కారుల సంఘ నాయకులు,మైలపల్లి రమణ, రమావత్ కొండల్ నాయక్, పొట్ట పోగు సైదులు,రఫీ,పాల్గొన్నారు,



## నేరాలు-దారుణాలు

# అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

*చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండలం కొయ్యల గూడెం సమీపంలోని సంగం హోటల్ వద్ద మంగళవారం అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనం పట్టుబడింది. డ్యూటీలో ఉన్న పెట్రోలింగ్ వాహణ సిబ్బంది జంగయ్య, నరేష్లు అనుమానిత బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా వాహనంలో 4 ఆవులు, 7 ఎద్దులు మొత్తం 11 ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మధకుమార్కు విషయం తెలుపగా పట్టుబడిన గోవులను జియాగూడ గోశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ తెలిపారు.

# వ్యక్తిపై హత్యాయత్నం

*తిరుమలగిరి(సాగర్),26నవంబర్,ప్రభాతవార్త:*

కేసు విషయమై పోలీస్ స్టేషన్ ఆవరణలోని మార్కెట్ యార్డులో ఇరువురు వ్యక్తులు మాట్లాడుతుండగా,ఒకరిపై మరో వ్యక్తి కత్తితో దాడికి పాల్పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.వివరాల ప్రకారం సపవత్ ముని,సపవత్ మోహన్ ఒక కేసు విచారణ సందర్భంగా మాట్లాడుతూ ఉండగా, కోపోద్రిక్తుడై మోహన్ తనతోపాటు తెచ్చుకున్న కత్తితో సపవత్ మునిని తీవ్రంగా గాయపరిచాడు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన జరగటంతో వెంటనే అప్రమత్తంమైన పోలీసులు మోహన్ను అదుపులోకి తీసుకున్నారు.గాయపడిన మునిని చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ,అతని ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు.ఈ సంఘటపై ఎస్ఐ వీరశేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పోలీసులమని నమ్మించి నగల అపహరణ

*ఆలేరు ,నవంబర్ 26 ప్రభాతవార్త :*

అభం, శుభం తెలియని ఓ వృద్ధుడిని పోలీసులమని పేరు చెప్పి నగలు అపహరించిన సంఘటన మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మోట కొండూరు మండలం అమ్మన బోలు గ్రామానికి చెందిన పులిగిల్ల బాలరాజు వయసు 70 సంవత్సరాలు కలిగిన ప్రయాణికుడు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో హైదరాబాదు నుండి వచ్చి ఆలేరు బస్టాండ్ లో దిగారు. రైల్వే స్టేషన్లో పెట్టిన తన మోపెడి బండిని తెచ్చుకోవడానికి వెళుతున్న సందర్భంలో అదే దారిన వెళ్తున్న యువకులు పోలీసులమని ఐడి కార్డ్ చూపించి ,ఈ ఆలేరు పట్టణంలో దొంగలుఉన్నారని చెప్పి పొట్లం కట్టించి సందెట్లో సడేమియా లాగా పక్కనే ఉన్న మరో వ్యక్తి పొట్లం కట్టి అసలు బంగారాన్ని దోచి నకిలీ బంగారాన్ని చేతుల పెట్టి చాకచక్యంగా హుడాయించారు .ఈ విషయం పోలీసులకు చేరడంతో ఘటన వివరాలకు ఆరా తీసేందుకు ప్రత్యేక దర్యాప్తు ను ప్రారంభించారు .బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ రజినీకార్ తెలిపారు

# యువకుడి అదృశ్యం

*మిర్యాలగూడ, నవంబర్ 26,( ప్రభాతవార్త*

బంధువుల ఇంటికి వెళ్లిన యువకుడు హఠాత్తుగా అదృశ్యం అయిన సంఘటన మిర్యాలగూడ మండలంలోని మైసమ్మకుంట తండాలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై పి.లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామానికి చెందిన సెంట్రింగ్ పని చేసే బానోతు శ్రీను జీవనోపాధి కోసం కొద్దిరోజుల క్రితం చౌటుప్పల్ మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి వెళ్ళాడు. కాగా శ్రీను పెద్ద కుమారుడైన బానోతు రాజేష్ ఈనెల 15వ తారీఖున మిర్యాలగూడ మండలం మైసమ్మకుంట తండాకు చెందిన బంధువు బానోతు బుల్లి ఇంటికి వెళ్ళాడని, మరుసటి రోజు అతని తండ్రి శ్రీను ఐలాపురానికి చేరుకొని బుల్లి ఇంటికి వెళ్లి తన కుమారుడు గురించి అడుగగా తెల్లవారుజామునే రాజేష్ ఇంటి నుండి వెళ్లిపోయాడని వారు తెలిపడంతో బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఎక్కడ అతను ఆచూకీ లభించలేదని తెలిపాడు. ఈ విషయంపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇంటి నుండి వెళ్లినప్పుడు రాజేష్ నలుపు రంగు పాయింట్, గోధుమ రంగు టీ షర్ట్ ధరించి ఉన్నాడని, అతని ఆచూకీ తెలిసినవారు రూరల్ పోలీసులకు సమాచారం అందచేయాలని కోరారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కోదాడ నవంబర్ 26 ప్రభాతవార్త**

రాజ్యాంగ రచన పూర్తి అయి 75 సంవత్సరాలు ఆయన సందర్భంగా పట్టణంలో పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో పలు పార్టీల ఆధ్వర్యం లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు..

**న్యాయవాదుల ఆధ్వర్యంలో.....**దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు రాజ్యాంగం ద్వారా సంక్రమించాయని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకొని సమాజంలో బాధ్యతగల పౌరులుగా మెలగాలని కోదాడ ప్రిన్సిపల్ అండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. భవ్య కోరారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మంగళవారం కోర్టులో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ, కార్య నిర్వాహక వ్యవస్థ సక్రమంగా పనిచేస్తున్నాయని అందువల్లే రాజ్యాంగంలో నిర్దేశించిన విధంగా అందరికీ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. న్యాయ వ్యవస్థ పూర్తిగా రాజ్యాంగం పైన ఆధారపడి నడుస్తున్నదని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి లోబడి జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరు సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ ఆర్ కె మూర్తి, గట్ల నరసింహారావు, చింతకుంట్ల రాంరెడ్డి, హనుమంత రాజు, కోశాధికారి కోడూరు వెంకటేశ్వరరావు, కార్యవర్గం హేమలత, దొడ్డ శ్రీధర్, సామా నవీన్, నాగుల్ పాషా, సీనియర్ న్యాయవాదులు వేజెర్ల రంగారావు, సాధు శరత్ బాబు, ఎం వి ఎస్ శాస్త్రి, తాటి మురళి, ఉయ్యాల నరసయ్య, జానీ పాషా, రాంబాయి, పలువురు జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...**కోదాడ పట్టణ బి



ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు పైడిమరి సత్తిబాబు,పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ లు స్థానిక నాయకులతో కలిసి కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో కెల్లా భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని తీర్చిదిద్ది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేడు దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన సాగిస్తు ప్రజల పాలిట శాపంగా మారాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లను విమర్శించారు. రాజ్యాంగం ద్వారానే పౌరులందరికీ సమాన హక్కులు లభించాయన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన




కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, ఎం.డీ.ఇమ్రాన్ ఖాన్, కాసాని మల్లయ్య గౌడ్ , చీమ శ్రీనివాసరావు, చలిగంటి వెంకట్, నరమనేని శ్రీను, షేక్ ఆరీఫ్, కర్ల నరసయ్య గొర్రె రాజేష్, షేక్ జానీ, కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్, ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో.....**స్థానిక మసీద్ చౌరస్తాలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య పరిపాలన నడవడానికి ముఖ్య కారణం బడుగు , బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత , సృష్టికర్త , అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్అని, ప్రపంచంలోనీ దేశాలన్నిటికీ ఆదర్శం మన భారతదేశమని, ఇంతటి గొప్ప ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సిద్ధాంతా లను, ఆలోచనలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని కొనసాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ పడిశాల రఘు ఏపూరి సత్యరాజు మాదిగ జలంధర్ భగత్ , ఎస్ కే మోలానా, నేలమర్రి శ్రీకాంత్ మాదిగ , సోమపంగు నరేష్ మాదిగ , సోమపంగు అఖిల్ మాదిగ , రాయల తరుణ్ మాదిగ , యాతాకుల రంజిత్ మాదిగలు పాల్గొన్నారు.

# మన రాజ్యాంగమే మనకు రక్ష

***కోదాడ నవంబర్ 26 ప్రభాతవార్త:***

మన రాజ్యాంగమే మనకు రక్ష అని రాజ్యాంగ విలువలను కాపాడాలని కోదాడ మండల విద్యశాఖాధికారి సలీంషరీఫ్ అన్నారు. మంగళ వారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం 75 వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన మాట్లాడారు. దేశంలో జాతిని ఒకటిగా నిలిపి సామాన్యులకు రక్షణగా నిలబడి సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయ ఫలాలను అందించిన భారత రాజ్యాంగం విలువలను కాపాడవలసిన బాధ్యత నేటితరం విద్యార్థులు, యువకులపై ఉందన్నారు. విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల చేత మానవహారంగా నవంబర్ 26 ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




**కేఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో......** భారత రాజ్యాంగ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అభివృద్ధిలో ముందుకు నడవాలని కె ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు




అన్నారు. కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ ముసాయిదా కమిటీ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి ఉత్తమమైన భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ప్రపంచ దేశాల్లో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగమే అన్నారు. రాజ్యాంగ విలువలు, ఆశయాలను తెలుసుకొని వాటిని పాటిస్తూ విద్యార్థులందరూ దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్ జి సైదులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నిర్మల కుమారి, రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు ఎన్ .సైదమ్మ, ఎస్.ఎం. రఫీ, జి ఎల్ ఎన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్సీ ఎం. సి. కోటి రెడ్డి.

**నిడమనూరు నవంబరు26 ప్రభాతవార్త** నిడమనూరు మండలంలో సురపల్లి గ్రామంలో పి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను చేసుకోవాలని అన్నారు. పిఎసిఎస్ చైర్మన్ రామారావు, మాజీ సర్పంచ్ సంకురి రాంబాబు, సర్పంచుల అధ్యక్షులు పోలె డేవిడ్, రాఘవరావు డైరెక్టర్లు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కోదాడ
వార్త



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**నడిగూడెం, నవంబర్ 26, ప్రభాతవార్త** రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నడిగూడెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏపూరి పర్వతాలు లు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దున్నా శ్రీనివాస్, పాతకోట్ల శ్రీనివాస్ బాణాల నాగరాజ్, మిట్టగనుపుల మోష, గుండు విజయరామారావు నవీన్ కుమార్ శ్రీధర్ శ్రీపతి బన్నీ చందు రిషిక్ యశ్వంత్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, , ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థాని క ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీ విజయ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జానీ పాషా, కర్ణాటక శ్రీధర్, మహేష్, కృష్ణ, ఈశ్వర్, శ్రీనివాస్, ఉపేందర్, ధనుంజయ, సుజాత, రజిత పాల్గొన్నారు.

## సిపిఎం ఇంటింటి ప్రచారం

**నడిగూడెం, నవంబర్ 26, ప్రభాతవార్త** మండలం లోని బృందావనపురం, వల్లపురం గ్రామల లో మంగళవారం ఈనెల 29 న సూర్యాపేట లో జరిగే బహిరంగ సభకు ఇంటికొక మనిషి రావాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించిన సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాటా ్లడుతూ నిత్యవసరదారుల ఆకాశాన్ని అందుతున్నాయని సామాన్య ప్రజలు ఒక నూనె ప్యాకెట్ కొనే పరిస్థితి లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను అదుపు చేయడంలో విఫలమయ్యారని అన్నారు సూర్యాపేటలో జరిగే సభకి వచ్చి పోరాటాలకు మీ మద్దతు తెలియజేయాలని అన్నారు. పేద ప్రజల పక్షాన, రైతుల పక్షాన, కార్మికుల పక్షాన పోరాడే ఎర్రజెండా మాత్రమే అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో దీన్ద్రీజిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, మండల కమిటీ సభ్యులుబొడ్డు వెంకటనారాయణ, పి హనీఫ్, సయ్యద్ హుస్సేన్, గ్రామ శాఖ కార్యదర్శిలు ముసుకు వీరస్వామి, బొడ్డు సత్యనారాయణ, కాసింసాబ్, ముత్తమ్మ, బేబమ్మ, వెంకటమ్మ, లింగమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.



## మల్టీ పర్పస్ కార్మికుల సేవలు ఎనలేనిది

**నడిగూడెం, నవంబర్ 26, ప్రభాతవార్త.**ప్రజా పాలన ప్రజా విజయోత్స వాలు మరియు రాజ్యాంగ దినోత్సవం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పని పూర్తి చేసుకున్న మరియు గ్రామపంచాయతీలో సేవలందించిన మల్టీ పర్పస్ వర్కర్స్ కి నడిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో మంగళ వారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో మల్టీపర్పస్ వర్కర్స్ చేస్తున్న సేవలు ఎనలేని గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు సరిత ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ ఎంపీ ఓ విజయ కుమారి ఏ పీఎం రామలక్ష్మి ఈజీఎస్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

చిలుకూరు, నవంబర్ 26 ప్రభాతవార్త :



భారత రాజ్యాగ దినోత్సవ వేడుకలను మండలకేంద్రంలో ఎమ్మార్పీయస్ మండల అద్యక్షులు మల్లేపంగు సూరిబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేచి శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర్య భారతదేశ చరిత్రలో నవంబర్ 26 అత్యంత ప్రాదాన్యత కలిగిన రోజు అని దేశ ప్రజలు చాలా గొప్ప రోజుగా బావించాలని తెలిపారు. ఇంతటి గొప్ప ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ సిద్ధాంతాలను నేటి యువత పునికిపుచ్చుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లెపంగు వీరబాబు, అమరారపు శ్రీమన్నారాయణ, చిరంజీవి, బాలకృష్ణ, వీరస్వామి, తరుణ్, గుర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు

ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 26



ఈనెల 23,24,25 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం లో గల కలవల గ్రామంలో జరిగినటువంటి 68వ రాష్ట్రస్థాయి ఎస్జిఎఫ్ అండర్ 17 నెట్ బాల్ టోర్నమెంట్ లో నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారు. బాలికల విభాగంలో రెండవ స్థానం, బాలుర విభాగంలో మూడవ స్థానం సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు ఎండి సభానూర్, బి.కీర్తన, బి మహేశ్వరి, జె.సుప్లవిరాజ్, ఎస్కే రిజ్వానా, పి. దీప్తి, బి.కరుణ జె.దివ్య ఆర్.సిందు, జె పృధ్వీరాజ్, ఎండి సైఫుద్దీన్, పి. వెంకట సాయి కృష్ణ ఉన్నారు. వీరిని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ హెచ్ఎం సిస్టర్ లలిత, సిస్టర్ క్లారా, సిస్టర్ మతినా, మరియు పాఠశాల పిఈటి కిరణ్ కుమార్ మరియ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సిపిఎం పార్టీ సీనియర్ నేత రావుల తిరుపతయ్య మృతి

**కట్టంగూర్, నవంబర్ 26, ప్రభాతవార్త**



మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ శాఖ సభ్యులు, కళాకారులు, మాజీ ఎంపీటీసీ రావుల తిరుపతయ్య అనారోగ్యం తో మృతి చెందారు. వారి భౌతిక దేహానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి గార్లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతయ్య పార్టీకి ఎనలేని కృషి చేశారని, కళాకారునిగా విచిత్ర వేశాధారణ తో అలరించేవారని, పార్టీ ఎంపీటీసీగా గ్రామనికి కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. మండలం లో ప్రజా సమస్యలు పై పోరాటల్లో పాల్గొన్నారని, తిరుపతయ్య లేని లోటు తీరనిదని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, పియన్ఎం జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమోళి, మండల కమిటీ సభ్యులు మురారి మోహన్, చిలుముల రామస్వామి, కట్ట భిక్కయ్య, జాల రమేష్, గుడుగుంట్ల రామకృష్ణ, ఉట్కూరు సుజాత, శాఖ కార్యదర్శి కన్నెబోయిన జనార్దన్ , ఉట్కూరు శ్రీను, పన్నాల సర్వయ్య, చిన్న వెంకులు, ఉంద్రాతి లింగయ్య, కొంపెల్లి కృష్ణయ్య పాపయ్య, కోడి రుక్కమ్మ, కర్నాటి రాములు, ముస్కు రవీందర్, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులనుకు శంఖుస్థాపన దేవరకొండ

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కొండమల్లేపల్లి ప్రభాతవార్త నవంబర్ 27



కొండమాల్లెపల్లి మండల పరిధిలోని దోనియాలలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులను పార్టీ శ్రేణులు మరియు అధికారులతో కలిసి శంఖుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ ..నేనావత్ బాలు నాయక్ .అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. పాలనను విస్మరించి.. పదేండ్లు బీఆర్ఎస్ రాష్ట్రాన్ని లూటీ చేసింది..బీఆర్ఎస్ నేతలు పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు అన్నారు. పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే ఇవాళ మేము ఏం పని చేయాల్సి వచ్చేది కాదన్నారు. పదేళ్ల రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీకే దక్కుతుందని తెలిపారు. రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా విషయంలో విధి విధానాలు రూపకల్పన జరుగుతుందని అందుకే కొంత ఆలస్యం జరుగుతుందని చెప్పారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన లూటీని ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, శితిద్బి చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్, మాజి వైస్ ఎంపీపీ కసార్ల వేంకటేశ్వర్లు, సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సీనియర్ నాయకులు జగదీష్, మాజి ఎంపీటీసీ లాలు నాయక్, మార్కెట్ డైరెక్టర్ సుధాకర్, శిశి శీది తిరుపతయ్య, దీని జీవన్ సింగ్, తిని ఇందిరా, ఎంపీడీఓ బాల్ రాజు రెడ్డి, తిశిదీ యామని, యువ నాయకులు మహేందర్, సుభాష్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, జిత్తేందర్, మల్లేష్, అందుగుల ముత్యాలు, గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



డిండి,నవంబర్ 26, ప్రభాతవార్త

ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా మంగళవారం డిండి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలా లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , పెద్దలు జానారెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గార్ల సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తున్నాననన్నారు. ఇటీవల కాలంలో గిరిజన తండాలకు రోడ్లు, మంచినీటి సౌకర్యంతో పాటు డిండి మండలంలోని పలు గ్రామంలో సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లోనే జరుగుతుందని అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, దొంతినేని యాదగిరి రావు, గుర్రం రాములు, వావిల్ల సలయ్య, వెంకటేశ్, మందుల పోషాలు, కొంపల్లి వేణు, వెంకటయ్య, ఎంఎ ఖలీమ్, మైనుద్దీన్ , భధ్య చెన్నయ్య, తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపీడీవో ఎస్పీ వెంకన్న పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలాధరులకు అన్నప్రసాద వితరణ

మనం ఆధ్వర్యంలో బాటసారులకు అన్నదానం

**నార్కట్‌పల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయంలో గత 21 రోజులుగా దాతల సహకారంతో అయ్యప్ప, ఆంజనేయ మాలాధరులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గురుస్వాములు మట్టిపల్లి యాదగిరి , ఆమనగంటి ఐలయ్య, నాగరాజు, రామచంద్రు తదితర స్వాములు మరియు కార్యక్రమ నిర్వాహక సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రానికి చెందిన బండారు రాంబాబు రాజ్యలక్ష్మి దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా తమ వంతు దాతృత్వాన్ని అందించారు. స్థానిక రేషన్ డీలర్ సునంద తన కూతురు జన్మదినం సందర్భంగా అన్నప్రసాద వినియోగంలో తన దాతృత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా స్వాములు మరియు కార్యక్రమ నిర్వాహకులు దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా దోసపాటి విష్ణుమూర్తి, ప్రసాద్, ఐతరాజు రమేశ్ ల ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాత సుఖీభవ అంటూ స్వాములు వారికి ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు దాతల సహకారం ఎంతో అవసరమని, స్వాముల భిక్ష ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని గురుస్వామి కోరారు. కార్యక్రమంలో అయ్యప్ప అంజనేయ స్వామి మాలాధరులు, పట్టణ కేంద్రానికి చెందిన నల్లగొండ శ్రీనివాస్, మంచికంటి శ్రీనివాస్, రత్నావతి, సంతోష్, అంజలి, నడింపల్లి శ్రీహరి, దైద వెంకన్న తదితరులు పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలో బాటసారులకు, అనాధలకు ఒక్క పూటైనా కడుపునిండా అన్నంపెట్టాలన్న సదుద్దేశ్యంతో నార్కట్‌పల్లికి చెందిన దైద నాగరాజు తనకున్న వనరులతో ప్రారంభించిన మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా స్థానిక బస్టాండ్ ఆవరణలో గత 89 రోజులుగా దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బాటసారులకు, పేదలకుఅన్నదానం నిర్వ హిస్తున్నారు. మంగళవారం బండారు రాంబాబు రాజ్యలక్ష్మిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మనం సంస్థ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వమంఇచడం పట్ల ఆయన హర్షాణ్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ ఆఆయన మాట్లాడుతూ మన జీవితంలో ముఖ్యమైన రోజుల్లో పదిమంది కడుపు నింపడానికి తమ సంస్థ ద్వారా దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, గడ్డం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి

నడిగూడెం, నవంబర్ 26, ప్రభాతవార్త.

మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే గురుకుల పాఠశాలలు, కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చార కొండ వెంకటేష్ ను టిఆర్ఎస్ మైనార్టీ విభాగంరాష్ట్ర నాయకులు షేక్ ఖలీల్ అహ్మద్ మంగళవారము ఆయననుకలిసి విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో తగిన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అద్దె భవనాల్లో పాఠశాలలు నిర్వహిస్తున్నారని ఇరుకు గదుల్లో ఉండాలంటే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. మైనార్టీ గురుకులాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉన్నత చదువుల నిమిత్తము ప్రత్యేక విభాగము ఏర్పాటు చేయాలని కోరారు. ఉర్దూ పాఠశాలల్లో అడ్మిషన్స్ కొరకై వచ్చే విద్యా సంవత్సరానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విద్యార్థులు ఎక్కువమంది మైనార్టీ గురుకులాల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మైనార్టీ జూనియర్, బీఈడీ, ఎంబీఏ, ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**మర్రిగూడ,26నవంబర్,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం కొట్టాల గ్రామంలో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ సెంటర్ భవనానికి, శివన్నగూడెంలో 20 లక్షల వ్యయంతో నిర్మించే నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు.ఆయన ఈ సందర్భంగా పాత గ్రామ పంచాయతీ భవన ఆవరణ మొత్తం ఆయన కలియతిరిగి నూతనంగా నిర్మించే భవనానికి పలు మార్పులు సూచించారు.అనంతరం మాట్లాడుతూ శివన్నగూడెంలో త్వరలోనే మహిళా సమాఖ్య భవన్,సబ్ సెంటర్,రెండు అంగన్వాడీ కేంద్రాలకు కొత్త భవనాలు నిర్మిస్తామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ భవన నిర్మాణాలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా చర్లగూడెం రిజర్వాయర్‌లో ముంపుకు



గురై నిర్వాసితులు బయట ఇల్లులు నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వాలని మర్రిగూడెం ఎమ్మార్వో స్థానిక పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

# ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను పోరాటం చేయాలి




**మర్రిగూడ,26నవంబర్,ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేయాలని ,హక్కులను సాధించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు రోడ్డుపై కూర్చొని కేంద్రప్రభుత్వానికి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని ,బీమా సౌకర్యం,ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 4 లేబర్ కోడ్‌ల రద్దు,పెండింగ్ వేతనాలు ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేతివృత్తులదారుల సంఘం మండల అధ్యక్షుడు సల్వోజు రామలింగాచారి, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మట్టం భాగ్యమ్మ, మంజుల,రామావత్ జయమ్మ, పొనుగోటి సునీత,పల్లె కౌసల్య,అందుగుల యాదమ్మ, సైదాబేగం,ఊరిపక్క లింగయ్య, ఒంపు ముత్తమ్మ,రమణమ్మ, మాదుగుల శ్రీను, శిరసాల రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

..ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**నాంపల్లి,26నవంబర్,ప్రభాతవార్త:** నాంపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఇందులోభాగంగా మంగళవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు నిర్వహించారు.ప్రజా పాలన అభివృద్ధి కార్యక్రమాల అమలులో భాగంగా మండల కేంద్రంలో మొదటగా గుర్రంపోడ్ రోడ్‌నుండి కెజిబివి పాఠశాల వరకు 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే గ్రామపంచాయతీ భవనం వెనుక నర్సరీ మొక్కలు నాటారు.అదేవిధంగా దేవత్‌పల్లి గ్రామంనుండి మల్లేపల్లి సాగర్ హైవే వరకు 4కోట్ల 35 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన 507 కి.మీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి ఏవి రెడ్డి,మాజీ ఎంపిపి పూల వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి,జిల్లా నాయకులు రఘుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పరస్పరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు

....పొలాల్లోకి వెళ్లే దారిని అక్రమించారని రైతుల ఆందోళన



**మర్రిగూడ,26నవంబర్,ప్రభాతవార్త:** తమ పొలాల్లోకి నాటినుండి వెళ్లేదారిని ఆక్రమించి కొందరు వ్యక్తులు అడ్డు కున్నారని మర్రిగూడ రైతులు మంగళవారం ఆందోళన నిర్వహించారు.సర్వే నెంబర్ 279,280 మధ్య గల అడ్డంకను కొందరు వ్యక్తులు ఆక్రమించి పొలాల్లోకి వెళ్లకుండా అడ్డుకున్నారని మర్రిగూడ రైతులు వాపోయారు. విచారణ జరిపి న్యాయం చేకూర్చాలని మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డిని వివరణ కోరగా,పరస్పరం బాధితుల నుండి ఫిర్యాదులు అందినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు పొనుగోటి మురళీధర్‌రావు, పానుగంటి రవి, రమావత్ సదన్‌లాల్,రఘు, మాదగోని అబ్బయ్య,మారగోని వెంకటయ్య, రాములు, ముత్యాలు,చంద్రయ్య, సత్తయ్య,పరమేష్, పగడాల లింగయ్య, యాదయ్య,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

...ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



**తిరుమలగిరి(సాగర్),26నవంబర్,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాజవరం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనతో ప్రజల సమస్యల పరిష్కరిస్తూ,గ్రామాలలో మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం సాగర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు యడవెల్లి వల్లభరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మాజీ ఎంపిపి భగవాన్ నాయక్,కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్‌కుమార్, ఎంపిటిసి నెమలి శ్రీధర్‌రెడ్డి, రాఘవరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుముల అంజి,మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు చిన వెంకటేశ్వర్లు, దుగ్గె సైదులు, అంజి,పోల్ రాజు, గోపిశెట్టి వెంకన్న, చిన్న మైసయ్య,చిన్న మల్లయ్య,గ్రామ పెద్దలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవం కార్యక్రమం

మర్రిగూడ,26నవంబర్,ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్, సమాచార పౌరసంబంధం ఆదేశానుసారం ప్రజా పాలన విజయోత్సవం కళాజాత కార్యక్రమం మర్రిగూడ మండలంలో మంగళవారం నిర్వహించారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలం లోని కుదాభక్షపల్లి ,శివన్నగూడ,మర్రిగూడ గ్రామాలలో కళాజాత కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు,సంక్షేమ పథకాలపై కళాకారులు తమ పాటలద్వారా ప్రజలకు తెలిపారు.ఈ సందర్భంగా మర్రిగూడ తహసీల్దార్ తారకరామన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు దరిచేరేందుకు ,ఒక్కొక్కటిగా ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవడానికి ప్రభుత్వం తరుపున సహకరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జిసి మున్నయ్య ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, కళాజాత బృందం వేముల పుష్పలత, పిండిపోలు సంధ్యారాణి, షేక్ లతీఫ్,రాయిరాల వసంత,వరికుప్పల జానకమ్మ, గోసంగి,ధనశేఖర్,చిటూరి నిర్మల,బోస్క వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘ సభ్యులకు పెరటి కోళ్ల పంపిణీ

...ఎమ్మెల్యే

తిరుమలగిరి(సాగర్),26నవంబర్,ప్రభాతవార్త:



మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాజవరం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి తెలంగాణ సంబరాల్లో భాగంగా మంగళవారం మహిళా సంఘ సభ్యులకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు.మహిళలకు స్వయం శక్తితో ఎదగాలని,అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎల్ ఆర్‌డివో శారద,ఎంపిడివో మల్లీశ్వరి,ఏపిఎం నర్సింహా, విజయ్, తంగామని, మహిళా సంఘాలు,వివోఏలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి

...శివర్ల రమేష్ యాదవ్

**చింతపల్లి,26నవంబర్,ప్రభాతవార్త:** నల్లగొండ ,ఖమ్మం,వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా ఓటు నమోదు ప్రక్రియను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు.మంగళవారం ఆయన ప్రకటనలో పలు విషయాలు పేర్కొన్నారు.ఎలక్షన్ కమీషన్ నియమ నిబంధనల ప్రకారం స్థానికంగా ఓటు కలిగిన వారు మాత్రమే ఎమ్మెల్సీ ఓటుకు ధరఖాస్తు చేసుకోవాల్సి ఉందని,అట్టి ధరఖాస్తును సంబంధిత అధికారులు,బిఎల్‌వోలు ఓటును పరిశీలించి నిర్ధారణ చేస్తారు కానీ చింతపల్లి మండలంలో మొదటి జాబితాను పరిశీలిస్తే నూటికి ఎనభైశాతం స్థానికేతరులే ఎమ్మెల్సీ ఎలక్షన్‌కు ఓటు హక్కు పొందిఉన్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా స్థానికేతరులను ఓటరు జాబితానుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీజడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసోత్స వాలు అంగరంగవైభవంగా నిర్వహించబడుతున్నాయి.నిత్యం భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతున్న పరమేశ్వరుని సన్నిధిలో మంగళవారం ఉత్పన్న ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి రమాదేవి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నకిరేకల్ నియోజకవర్గ బిసి సంఘం అధ్యక్షుడు మోటె లక్ష్మణ్ ఆమెను మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు.




# రాజ్యాంగం పరిరక్షణ ప్రజలందరి బాధ్యత

**మానవ హక్కుల వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి వీరస్వామి**

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 26** భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఈ రోజు మానవహక్కుల వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి వీరాస్వామి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత దీళి తీ.ళి. అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భారతరాజ్యాంగం లో ప్రజలకు కల్పించిన హక్కులను ప్రజలందరూ స్వేచ్ఛగా అనుభవించడానికి పోరాటాలు చేసి మన హక్కలను పొందాలని అన్నారు . భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ఓటు హక్కును వినియోగించు కుని పేద బడుగు బాలహీన వర్గాల ప్రజలు వారి బ్రతుకులు మెరుగు పర్చుకోవాలని అన్నారు. ప్రజల హక్కుల కు భంగం కలగకుండా చూసే బాధ్యత పాలకుల మీద ఉందని అని అన్నారు. ఈ కార్యక్రమం లో మానవ హక్కుల వేదిక కార్యవర్గ సభ్యులు జరీనా, గడ్డం వెంకటరమణ,చిట్టిపల్లి ప్రమీల,నల్గొవా తరగతి ఉద్యోగుల సంగం రాష్ట్ర అధ్యక్షులు వంటెపాక సోమేశ్,తీదిశి జిల్లా నాయకులు బొల్లికొండ లింగయ్య,తీలీళి జిల్లా కన్వీనర్ చిట్టిపల్లి కాశీరం,వీతీది జాతీయ అధ్యక్షులు కారింగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# వరి కొయ్యలను తగులబెట్టకుండా నేలలో కలియదున్నాలి

*కేతేపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త:*



కేతేపల్లి రైతువేదిక నందు రైతు సోదరులకు మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం వరి కోసిన తర్వాత మిగిలిన వరి కొయ్యలను భూమిలోని కిలియ దున్నాలని, ఎట్టి పరిస్థితులలో వాటిని తగలబెట్టరాదని సూచించడం జరిగింది. వరి కొయ్యలను కాల్చడం భూమి సారాన్ని దెబ్బ తీయటమే అని ఉపదేశించడం జరిగింది. వరి కొయ్యలను కాల్చినట్లయితే భూమిలోని మేలు చేసే మిత్ర పురుగులు వానపాములు ఇతర సూక్ష్మజీవులు చనిపోవడం జరుగుతుందని దీనివల్ల సమతుల్యత దెబ్బతిని భూమిసారం తగ్గిపోవడం జరుగుతుందని తెలపడంజరిగింది. రైతులంతా వరి కొయ్యలను కాల్చడం మాని భూమిలో కలియదున్నడం నేర్చుకోవాలని తెలియజేయడం జరిగింది. డిఏపి ఎరువుకు బదులుగా ఎన్‌ఏఎన్ఓ డిఏపి వాడకం అలవాటు చేసుకొని సాగు ఖర్చు కొంత వరకు తగ్గించుకోవాలని తెలిపారు. అలాగే నేలలో అధికంగా ఉన్న భాస్వరం కరిగించి లభ్యత లోనికి తేవటానికి రైతుసోదరులు ఫోసఫోరాస్ సొల్యూబిలిజింగ్ బ్యాక్టిరియా (పిఎస్‌బి) వాడవలసినదిగా సూచించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ బాలరాజు, ఉమేష్, నాగరాజు పాల్గొన్నారు.

# 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

*చిట్యాల, నవంబర్ 26 ప్రభాతవార్త*



పట్టణంలోని ఠాగూర్ స్కూల్ లో ఆ స్కూల్ విద్యార్థులు 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ గొప్పతనాన్ని విద్యార్థులకు స్కూల్ ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం స్కూల్ విద్యార్థులు రెండు వందల మీటర్ల జాతీయ పతాకంతో చిట్యాల పట్టణం లోని జాతీయ రహదారి వెంట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ స్కూల్ ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు నమ్ముల ఆనంద్ కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీం. ఎం. ధనలక్ష్మి, ఎస్.జ్యోతి, పి.స్వాతి, పి.రమాదేవి, మాధవి, జుబేదా, మానిక, ప్రస్తన్న పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలన, సైబర్‌క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం

*కేతేపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త:*



మోడల్ స్కూల్ కొర్లపాడు నందు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండల్ రెడ్డి శాలిగౌరారం, పోలీస్ కళాబృందం నల్లగొండ మరియు స్టాఫ్‌తో పాటు గంజాయి నిర్మూలన, సైబర్ క్రైమ్‌పై అవగాహన మరియు ఇతర నేరాల పట్ల అవగాహన గురించి మోడల్ స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరిగింది. ఇందులో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మమత మరియు వారిస్టాఫ్ కూడా పాల్గొనడం జరిగిందని కేతేపల్లి ఎస్ఐ శివతేజ తెలిపారు.

# ఇంటిగ్రేటేట్ స్కూల్‌ను చిట్యాలకు కేటాయించాలి

*.చిట్యాల, నవంబర్ 26 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం నకిరేకల్ నియోజకవర్గానికి మంజూరు చేసిన ఇంటిగ్రేటేట్ ఇంటర్నేషనల్ స్కూల్ ను చిట్యాలకు కేటాయించాలని స్వేరోస్ రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి రుద్రవరం సునిల్ ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరారు. చిట్యాల లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలో వివిధ రకాల ప్రభుత్వ గురుకుల, మోడల్ స్కూల్, కస్తూర్బా బాలికల, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ గర్ల్స్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలు, కాలేజీలు ఉన్నాయని, చిట్యాల మండలంలో మాత్రం ఇప్పట్టి వరకు ప్రత్యేకంగా ప్రభుత్వ గురుకుల స్కూల్, కాలేజీలుగాని నేటి వరకు మంజూరు కాలేదన్నారు. చిట్యాల మండలంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేయకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నియోజక వర్గానికి మంజూరయిన ఇంటర్నేషనల్ స్కూల్ ను చిట్యాలలో ఏర్పాటు చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు.

# ప్రజాపాలన విజయోత్సవాలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతరలో మండలంలోని గోపలాయిపల్లి గ్రామపంచాయితీ సిబ్బందికి మరియు 100 రోజులు ఉపాధి హామీ పనులు పూర్తి చేసుకున్న వారికి ఘన సన్మానం చేశారు.కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దార యాదయ్య, మాజి ఎంపిటిసి గాలి నరసింహ, నర్రా వెంకట నరసింహారెడ్డి, డిల్లీ గణేష్, మచ్చ రాజు, దండిగ శంకర్, దేశగాని గోపాల్, సాయిని కృష్ణ, తిరుగుడు పరమేశ్, గోసుల రాఘవేందర్, అల్లె సారయ్య, జోగు స్వామి, కృష్ణయ్య, అండాలు, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని గౌరవించండి మాదిగ 12 రిజర్వేషన్ కల్పించండి

డాక్టర్ డాక్టర్ పిడమర్తి రవి



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 26** నకిరేకల్ పట్టణంలో అంబేడ్కర్ విగ్రహానికి పులమాలవేసి అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని గౌరవిద్దాం దాన్ని ఫలాలను ఆస్వాదిద్దాం. దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం అందిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ బాధ్యతగల పౌరులుగా వెలుగుదాం దేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెల్పుతూ తెలంగాణ రాష్ట్రం లో మాదిగలకి న్యాయం జరగాలంటే జనాభా ధామాష ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలని పిడమర్తి రవి డిమాండ్ చేశాడు .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాకు నమ్మకం ఉంది అని త్వరగా వర్గీకరణ చేస్తాడని కొనియాడారు

# ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను మానుకోవాలి

*నార్కట్‌పల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త*



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఇచ్చిన దేశవ్యాప్త నిరసనలో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భగంఆ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యఓఉడు చెరుకు పెద్దులు , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ,రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు.రైతులు కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు.ప్రశ్నించిన రైతులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తుందని అన్నారు.అన్ని రకాల రైతుల పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చశ్త్రారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, సిపిఐఎం పార్టీ మండల కమిటి సభ్యులు జాలయాదయ్య, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, కుమ్మరి శంకర్ , దండు రవి, నాయకులు అర్ధం శ్రీనివాస్ కార్మికులు , రైతులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతమ్మకు నివాళులు అర్పించిన నాయకులు



**నార్కట్‌పల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త** మండలంలోని శాపల్లి గ్రామానికి చెందిన పిల్లి శాంతమ్మ అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు స్థానిక నాయకులు కందికట్ల ఆంజనేయులు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ పరామర్శించి 12వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# పరిపాలన సౌలభ్యం కోసమే నూతన పంచాయతీ భవనాలు

...ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,26నవంబర్,ప్రభాతవార్త:** పరిపాలనా సౌలభ్యంతోపాటు మారుమూల పల్లెల అభివృద్ధి కోసం నూతన గ్రామ పంచాయతీ భవనాలకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని ధైర్యపురి తండాలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పార్టీ శ్రేణులు, అధికారులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యంతోపాటు మారుమూల పల్లెల అభివృద్ధి కోసం సిఎం రేవంత్‌రెడ్డి నూతన పంచాయతీ భవనాలకు నిధులు కేటా యిస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందిస్తున్న కాంగ్రెస్ సర్కారు ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. పల్లెల్లో దవఖానాలు ఏర్పాటు చేసి కార్పోరేట్‌స్థాయి వైద్యం అందిస్తుందని తెలిపారు. అధునాతన హంగులతో పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజి జెడ్పీటిసి



హరినాయక్, జంగిటి నర్సింహ, మాజి ఎంపిపి రవినాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, శేఖర్ గౌడ్, కాసారపు శ్రీను, నర్సింహ, నర్సిరెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ ఈరటి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు శత్రగ్నారాజు, ఎరుకల జంగయ్య, కొండల్ యాదవ్, శేఖర్ గౌడ్, వసంత, శక్రూనాయక్, శ్రీశైలం, పంచాయతీ రాజ్ డిఈ జీవన్‌సింట్, ఎంపిడివో సుజాత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శేఖర్, ఏపివో శశిధర్‌రెడ్డి, యువ నాయకులు సుభాష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఏకాదశి మహా యజ్ఞం

పరమశివునికి మహాబిల్వార్చన
హనుమాన్ కు వడమాల,
తమలపాకుల పూజ

**కట్టంగూర్, నవంబర్ 26, ప్రభాతవార్త** లోక కల్యాణార్థం స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో చేపట్టిన వార్షిక ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమంలో భాగంగా కార్తీక మాసం ఉత్పన్న ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్వామి వారి ఏకాదశి మహా యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్తీక ఏకాదశి పర్వదినం సందర్భంగా తెల్లవారు జాము నుండి భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో దీపా రాధన చేయడంతోపాటు అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ పూజారి శ్రీ రామడుగు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమాన్ని వేదమంత్రోచరణల మధ్య వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారు లక్ష్మీనారాయణ స్వామి



ఉత్సవమూర్తులు శివ లింగాలకు ప్రత్యేక పూజలు చేసి పంచామృత అభిషేకాలు చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి మహా హోమాన్ని శాస్త్రక్తంగా జరిపించారు. అనంతరం కార్తీక ఏకాదశి సందర్భంగా మహా శివలింగానికి బిల్వార్చన జరిపించారు. మంగళ వారాన్ని పురస్కరించుకొని హనుమాన్ విగ్రహానికి తమలపాకుల పూజతోపాటు వడమాలతో ప్రత్యేక అర్చన నిర్వహించారు. హరిహరులు, నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఈ మహా యాగంలో ఆలయ పూజారి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఏకాదశి వ్రత పూజా కార్యక్రమం అత్యంత ముక్తి ప్రదాయకమైనదని, అందువల్లే గత రెండేళ్లుగా ఆలయంలో ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. కార్తీక ఏకాదశి మరింత ఫలితాన్ని ఇస్తుందని చెప్పారు. ప్రతి ఏకాదశి నిర్వహించే హోమల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ముక్తి పొందాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ శశిరేఖా దంపతులు, కొంపెల్లి లక్ష్మయ్య మంగమ్మ దంపతులు, చేగోని సైదులు లక్ష్మి, బండారు యాదయ్య నాగమ్మ దంపతులు, భక్తులు బండారుఅరుణ్ కుమార్ గుప్త , రెడ్డిపల్లి సైదులు, కార్తీక్, రాపోలు లక్ష్మి, మూడుదుడ్ల అండాలు, దోరేపల్లి పద్మ, మిట్టపల్లి సంపతమ్మ, ఇల్లందుల మణెమ్మ, ఇల్లందుల రాజ్యం, కాపుగంటి రాజ్యం, జెల్లా ఇందిరమ్మ, పబ్బతి రాజ్యలక్ష్మి, దేశ బిక్షమమ్మ, భవానిశెట్టి ప్రవళిక, లింగంపల్లి ఎల్లమ్మ, నల్ల ధనమ్మ పాల్గొన్నారు.

## నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, నవంబర్ 26, ప్రభాతవార్త** నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మండలంలోని చెరువు అన్నారంలో జరిగిన ప్రజా పాలన ప్రజా వజ్రోత్సవాలు ఈ కార్య క్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని చెరువు అన్నారంలో అంగన్వాడి భవనానికి శంకుస్థాపనతోపాటు నర్సరీ పనులకు శంకుస్థాపన చేశారు. తదనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు తీసుకొని వచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, పలువురు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, డి.ఈ. లు నరసింహ, మహేష్, ఏపీఓ రామ్మోహన్ , ఏఈ లు జమీల్, నవీన్, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, పీసీసీ డెలిగేట్, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నర్సింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, ఎడ్ల పెద్ద రాములు, నంద్యాల వెంకటరెడ్డి, చేగోని రవి పాల్గొన్నారు.



## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

విశ్రాంత ఉపాధ్యాయుడు ఎరుకల సత్తయ్య



**కట్టంగూర్, నవంబర్ 26, ప్రభాతవార్త** దైవచింతనతోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రముఖ సంఘ సేవకులు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎరుకల సత్తయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ సాయి మణికంఠ దేవాలయములో ఎరుకల విజయ్ కుమార్ గౌడ్ పూజిత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భక్తి భావన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్వర్యంలో ఆలయ పూజారి కొటారు సత్యనారాయణ శర్మ, ఆలయ గురుస్వా ములు ఒంగూరి లక్ష్మయ్య, గాదగోని వెంకన్న గౌడ్ లు కలిసి వారికి మెమోంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోగుల నరసింహ గౌడ్, అయ్యప్ప గురు స్వామి కొంపెల్లి నరసింహ గౌడ్, ఎరుకల పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ

వార్త

## మినీ జాబ్ మేళా

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 26** నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు పలు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలను కల్పించుటకు 30 . 11. 2024న ఉదయం 10:30 ని నుండి 2.ని వరకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఐటిఐ క్యాంపస్ నల్గొండ నందు జాబు మేళ నిర్వహించునున్నట్లు నల్గొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీమతి అండ్ పద్మ తెలిపారు ఎంపిక కాబడిన వారికి 10.000 రూపాయల నుండి 20వేల రూపాయల వరకు జీతం ఇవ్వబడతాయి ఇట్టి ఉద్యోగాలకు డిగ్రీ బి ఫార్మసీ ఎం ఫార్మసీ మరియు పీజీ చదివిన 18 నుండి 35 సంవత్సరాల వయసు గల స్త్రీ మరియు పురుషులు అర్హులు ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క బయోడేటా రీజిమ్ తీసుకొని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఐటిఐ క్యాంపస్ నల్గొండ వద్ద హాజరు కాగలరు మరిన్ని వివరా లకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 78934 20435. 7095612963 జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ నల్గొండ

## ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి

...డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్



**చింతపల్లి,26నవంబర్,ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యులైనా, ప్రైవేట్ వైద్యులైనా మానవతా ధృక్పథంతో పని చేయాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో నియమ నిబంధనలు పాటించాలని ,పేషంట్లతో మర్యాదగా వ్యవ హరించాలని నల్లగొండ డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని (మాల్)గోడుకొండ్ల లౌక్యశ్రీ హాస్పిటల్‌ను మంగళ వారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్, రోగుల వార్డులను ఆయన పరిశీలించారు. అక్కడికి వచ్చిన చిన్నారి తల్లిదండ్రులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ప్రతి హాస్పిటల్ ముందు పక్కాగా చార్జీల వివరాలు ఉండాలని, గోడకు డిస్‌ప్లే పెట్టి దాంట్లో రేట్లు ఉంచాలని ఆయన హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. క్వాలిఫికేషన్ లేకుండా వైద్యం చేసే వైద్యులను ఎంతటివారైనా కఠినంగా వ్యవహరిస్తామని, క్లీనిక్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొని ఆసుపత్రులను సీజ్ చేస్తామని తెలిపారు. వారి వెంట మాల్ వెంకటేశ్వర నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా. వంశీకృష్ణ, హెచ్‌ఈవో వివి చారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

*డిండి, నవంబర్ 26, ప్రభాతవార్త*



75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల గుండ్లపల్లి లో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం పోటీలలో విజేత అయినటువంటి విద్యార్థులకు ప్రముఖ ఆర్టిస్టు, సాహిత్య రత్న నేషనల్ అవార్డు గ్రహీత సలికినేని జీవ ఆర్టిస్ట్ బహుకరించారు. పాఠశాలలోని విద్యార్థులందరూ శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ జాతిపిత మాజీ సీఎం కేసీఆర్ ..దీక్ష దివాస్ ఇన్చార్జి పోచారం శ్రీనివాస్ రెడ్డి

*భువనగిరి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త:*

2001 సంవత్సరం నుంచి 14 సంవత్సరాల వరకు శాంతియుత పద్ధతిలో సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ సాధించిన మహానేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ మరో గాంధీ అని దీక్ష దివాస్ ఇన్చార్జి పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి జగదీష్ రెడ్డి లు అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నవంబర్ 29న దీక్ష దివాసును 2009 న ప్రారంభించి, శాంతియుత పద్ధతిలో నిరసన చేపట్టి ఖమ్మంలో అరెస్టు చేయడంతో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యకర్తలు ఉవ్వెత్తున ఉద్యమం చేయడంతో డిసెంబర్ 9న అప్పటి హోం మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేశారని అన్నారు. తెలంగాణ సాధించిన మరో గాంధీ మాజీ సీఎం కేసీఆర్ దీక్ష దివాస్ ను స్ఫూర్తిగా తీసుకొని, తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని చరిత్రపై చెరిగిపోని ముద్ర వేసిన మహానాయకుడు కేసిఆర్ అన్నారు. స్వరాష్ట్రకల శాఖరానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం నవంబర్ 29 అన్నారు. ఈనెల 29 న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొనే కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివాసును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు గుర్తుచేయాలని, దీక్ష దివాస్ స్ఫూర్తితో ప్రజలను మేల్కొల్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, మాజీ సింగిల్ వెండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఎడ్ల సత్తిరెడ్డి, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, అతికేం లక్ష్మీనారాయణ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి లు జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు:

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్ నవంబర్ 26, ప్రభాతవార్త:*

పదేండ్లుగా ఆగిన అభివృద్ధి కాంగ్రెస్ పాలనలో పరుగులు పెడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పడమటి సోమారం, రుద్రవెల్లి, చిన్న రావులపల్లి, భట్టు గూడెం, గుర్రాల దండి, మాదారం, అన్నం పట్ల, జైనపల్లి, రాయరావుపేట గ్రామాల్లో మంగళవారం వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలంలో కాంగ్రెస్ అద్భుతమైన పాలన అందించిందని అన్నారు. ఏ రాష్ట్రం చేయలేనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదిహేళ్లలో చేయలేని అనేక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని అన్నారు. 18 వేల కోట్ల వ్యవసాయ రుణాలు, ఆర్టీసీ ఉచిత ప్రయాణాలు, ఇందిరమ్మ ఇళ్ల పథకం, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 500 రూపాయలకు గ్యాస్, 50 వేల ఉద్యోగాలు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన అన్నారు. ఈ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా ప్రజల్లోకి తీస్కెళ్లాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన ప్రభుత్వం చేసిన పనులను ఇంటింటికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, డిఆర్ డిప పిడి నాగిరెడ్డి, డి ఈ సుదర్శన్ రెడ్డి,పీ ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తహసిల్దార్ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కానుకుంట రేఖ బాబురావు, నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, సందగారి బసవయ్య, ఈసారపు అచ్చయ్య గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెల్మె శ్యామ్, దూడల మధు గౌడ్, ఆగమయ్య, వాసుదేవ్ రెడ్డి, నరేందర్ రెడ్డి ఆరుముల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

## మధ్యాహ్నం భోజన పథకంను పకడ్బందీగా అమలు చేయాలి

*భువనగిరి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త :*

పట్టణంలోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజన పథకంలో వండిన వంటలను పరిశీలించి, విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా వడ్డిస్తూ భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించి విద్యార్థులపై ఒత్తిడి లేకుండా విద్యను బోధించాలన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వెనకబడుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు.మన ఊరు మనబడి లో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను వెంటనే మొదలు పెటాలని పంచాయతీరాజ్ .ఇ ఇ కి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రేణుక, ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, ఉపాధ్యాయులు మూర్తి,విజశ్రీ వాణి, రామలింగయ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

*అడ్డగూడూరు, నవంబర్ 26, ప్రభాత వార్త:*

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పేర్కొన్నారు. మండలంలోని డి.రేపాకలో ఎన్ఆర్ఈజీఎస్ రూ.20 లక్షల వ్యాయంతో నిర్మించే నూతన గ్రామపంచాయతీ భవనానికి, రూ.10 లక్షలతో వేసే సిమెంటు రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్నిగ్రామాలను అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ఏ నిధులైన తొందరగా తీసుకువచ్చి ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రయ్య, మండల అధ్యక్షుడు లింగయ్య, నాయకులు చిరంజీవి, నర్సి రెడ్డి, రవీందర్, విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, డైరెక్టర్ సురేందర్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షుడు పరుశరాములు, డి ఆర్ డి ఓ సురేష్, మండల ప్రత్యేక అధికారి కృష్ణ, తహాశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, పంచాయతీరాజ్ డీఈ మంగులాల్, ఏఈ మల్లేశం కాంగ్రెస్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్...

*భువనేరి నవంబర్ 26, ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సమక్షంలో జిల్లా అధికారులు, సిబ్బంది తో ప్రతిజ్ఞ



చేశారు. ఖిభారతదేశ ప్రజలమైన మేము దేశ సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ, న్యాయమును, భావము, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోనూ, అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలోనూ వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను, అఖండతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామనిఖి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టరేట్ వీరారెడ్డి ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ , వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో మెనూ తప్పక పాటించాలి.

## అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి.

*వలిగొండ నవంబర్ 26 ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహించే ఏజెన్సీలు ప్రభుత్వ నిబంధన మేరకు సక్రమమైన మెనూ పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో గల జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేసి విద్యార్థులకు నాణ్యమైన పదార్థాలతో మధ్యాహ్న భోజనాన్ని అందించాలని అందుకు అవసరమైన క్వాలిటీ సరుకులను వినియోగించాలని మధ్యాహ్న భోజన పథక నిర్మాణంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. అనంతరం మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో గల సర్వే నెంబర్ 580 లో మణికండ్ల గుట్టను పరిశీలించారు. ఆయన వెంట స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ మనోహర్ ఉన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ..ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో మాన్యశ్రీ శ్రీనుగురుస్వామి అధ్వర్యంలో మంగళవారం 18వ మహాపడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా, కున్నుల పండుగగా నిర్వహించారు. ముదిరెడ్డి యాదగిరి అధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప, శివమాలధారణ, హనుమాన్, భవానిమాలాదారణ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని డప్పువాయిద్యాలతో కలశ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శరణుఘోషతో అలయ ప్రాంగణం మారుమోగింది. స్వామి శరణం అయ్యప్ప..అంటూఅత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండి యాదగిరిరెడ్డి, ముదిరెడ్డి నర్సి రెడ్డి, కొమ్ము శ్రీనివాస్‌యాదవ్, గురుస్వాములు మాలి శ్రీనివాస్‌రెడ్డి, ఇటికాల సైదులు, అంబటి నవీన్‌రెడ్డి, వల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలలో ఘనంగా పనుల జాతర

*చింతలపాలెం (ప్రభాత వార్త) నవంబర్ 26 :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనుల జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..అంతే కాకుండా రాజ్యంగ ఆమోద దినోత్సవ వేడుకలు సైతం నిర్వహించారు...కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జల్లా శరత్ కుమార్, గితి రాజు, దాదాబుడే, ఉస్మాన్,సైదులు, గ్రామ పెద్దలు,సీనియర్ మెట్ మునాఫ్ పాల్గొన్నారు.

## త్రాగు నీటికోసం విద్యార్థుల కష్టాలు

*హుజూర్ నగర్ రూరల్, నవంబరు 26 , ప్రభాతవార్త:*

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్నీ సౌకర్యాలు కల్పిస్తామనే ప్రభుత్వ హామీలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు . సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం ఎన్ని నిధులు వెచ్చించినా మోలిక వసతుల కల్పనపై నిర్లక్ష్యం కన్పిస్తుంది. గత ప్రభుత్వం మనఊరు మనబడి పథకం ద్వారా మండలంలోని బూరుగడ్డమాచవరం ప్రాథమిక పాఠశాల లో కనీస వసతులు కల్పన కోసం నిధులు కేటాయించింది. నిధులు అందకనో ప్రభుత్వం మారడంతోనో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ మధ్యలోనే పనులను నిలిపివేశారు. దీంతో విద్యార్థులకు కనీస అవసరమైన నీటి కష్టాలు తీరలేదు. అదికారుల అలసత్వం పర్యవేక్షణ లోపంతో తాగేందుకు ఇతర అవసరాలకోసం నీరు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మనఊరుమనబడి అభివృద్ది పనులలో రిపేర్ల పేరుతో పనిచేస్తున్న పైపు లైన్లను తొలగించి తిరిగి అమర్చకుండా పనులు నిలిపివేశారు . దీంతో తొమ్మిది నెలల నుంచి విద్యార్థులు నీటికోసం అవస్థలు పడుతున్నారు. టీచర్లు ,స్టూడెంట్స్ మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత ప్లేట్లు, చేతులు కడుక్కునేందుకు సరిగా పనిచేయని పురాతన చేతిపంపును విద్యార్థులు ఉపయోగిస్తున్నారు. ఆ బోరు లో నీరు రావాలంటే అరగంట పంపు కొడితేనే నీరు రాని పరిస్తితి ఉంది . మధ్యాన్నం బోజనం పథకంలో వంట చేయడానికి ,గిన్నెలు శుభ్రపరుచుకోవడానికి వంట సిబ్బంది పడే బాధలు వర్ణనాతీతం. పాఠశాలలో మొత్తం 35 మంది విద్యార్థులు ఉండగా అందులో15 మంది విద్యార్థినులు ఉన్నారు. అయితే మరుగుదొడ్లకు వెళ్లాలంటే నీటి సౌకర్యం సరిగా లేకపోవటంతో పాఠశాలలోని టీచర్ లు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్ లో నీటి సమస్య ఉండటంతో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపడానికి కూడా వెనుకాడుతున్నారు. ఇదే కాంపౌండ్ లోని అంగన్వాడీ కేంద్రం లోని చిన్నారుల కు కూడా నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలోని బోరు పనిచేయకపోతే మరమత్తులు చేయించకుండా మూలనపడేసారని గ్రామస్తులు తెలిపారు . గ్రామ పంచాయితీ అదికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అరోపిస్తున్నారు . వెంటనే బోరు రిపేరు చేయించి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసి విద్యార్థుల నీటి కష్టాలను తొలగించాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అదికారుల దృష్టికి తీసుకెళ్లి పాఠశాలలో నీటి సమస్య పరిష్కరిస్తా మనఊరుమనబడి అభివృద్ది పనులలో బాగంగా రిపేర్లు చేస్తూ కాంట్రాక్టర్ పనులను మద్యలోనే నిలిపి వేశారు. త్రాగు ఇతర అవసరాల కోసం నీటి సమస్య ఏర్పడిందని ఇటీవలే తమ దృష్టికి వచ్చింది. ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్ళిసమస్య పరిష్కారంకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తాం.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

*పాలకవీడు:నవంబర్26:ప్రభాతవార్త*




రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సంద ర్భంగా స్థానిక జడ్పీహెచ్ఎస్ పాలకీడు పాఠశాల నందు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు పాలకవీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఆశయాలు, లక్ష్యాలను, విధులను, రాజ్యాంగ ప్రవేశిక గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగ ఆశయాలు, లక్ష్యాలు అనుగుణంగా భవిష్యత్తు రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రార్థన సమయంలో విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రవేశిక గురించి ప్రతిజ్ఞ చేయించారు అనంతరము విద్యార్థుల చేత ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు, క్విజ్ కార్యక్రమము వంటి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఈ పోటీలో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, కుక్కడపు సైదులు, ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, రహమత్, సుభాషిని, నరేష్, నర్సోజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. నవంబర్ 26 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు మంగళవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన పథకాలు వివరిస్తూ కళా ప్రదర్శన

*రాజాపేట నవంబర్ 26 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పథకాలను వివరిస్తూ మంగళవారం రాజాపేట మండలంలో కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు, ప్రాంతాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. నమిల మహేందర్ గౌడ్ నేతృత్వంలో కళాకారుల ప్రదర్శన సాగింది




## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

*మిర్యాలగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త*



నవంబర్ 26న 1949 భారత రాజ్యాంగం అమోదించిన రోజును పురస్కరించుకొని డాక్టర్ బి.అర్.అంబేద్కర్ యువజన సంఘంపట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శివారులోని రామచంద్రగూడెంవైజక్షన్ వద్ద డాక్టర్ బిఅర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మిఠాయిలు పంపిణీ చేశారు. భారత రాజ్యాంగంకు పూలమాలలువేశారు. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం నిర్మించుకునేలా ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమన్నారు.ఈ కార్యక్రమంలో ఉబ్బపల్లి భాస్కర్, దైద కిరణ్, అకారపు రాములు, దైద గోపి, రామ్, నాగయ్య,అవిరెండ్ల సందీప్‌కుమార్, పోలేపాక సురేందర్,వట్టెపు సుధీర్, కొత్తపల్లి సైదులు, దైద శరత్‌కుమార్, మహంకాళి, సురేష్, దైద శ్రీకాంత్, రాజ్‌కుమార్, సురేష్,, అవినాష్, లక్ష్మణ్, మనీ తదితరులుపాల్గొన్నారు.

## యువజన వ్యతిరేక విధానాలపై పోరాడాలి ఎఐఎఫ్‌డివై

### -రాష్ట్ర ప్రధానకార్యదర్శి వనం సుధాకర్

*మిర్యాలగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త*

నిరుద్యోగ సమస్య పరిష్కా రంలో విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై యువత ఐక్యంగా పోరాడాలని అఖిలభారత యువ జన సమాఖ్య( ఎఐఎఎఫ్ డివై)రాష్ట్ర ప్రధానకార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో మంగళ వారం సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యకర్తల సమావేవం తలకొప్పుల మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ



నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అవిర్భావించిన స్వరాష్ట్రంతెలంగాణలో నిరుద్యోగ సమస్య తీరలేదన్నారు. పాలకవర్గాలు, వారి రాజకీయ అవసరాల కొరకు ఉద్యోగాల భర్తీ పేరుతో యువతని మోసం చేస్తుందన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యువజన అభివృద్ధికి నిధుల కేటాయింపులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఇలాంటి అవకాశవాద విధానాలకు వ్యతిరేకంగా నిరుద్యోగ యువత పోరాడాలన్నారు. అనంతరం 15మందితో సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా గోపాల్‌దాస్ గణేష్, ప్రధాకార్యదర్శిగా వస్కుల కిరణ్, ఉపాధ్యక్షులుగా తలకొప్పుల మురళి, సహాయకార్యదర్శిగా మంద మల్లేష్,కోశాధికారిగా మంద అనూక్‌లతో పాటు, కార్యవర్గ సభ్యులుగా సైదులు, పాతకోటి రమణ, రామకృష్ణ, మహేష్, బాబుసతీష్, హరీష్, లాలునాయక్, రవిపోకల నాగరాజులతో పాటు నూతన జిల్లా కమిటి ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ ప్రాధామ్యా ల మేరకు పని చేయాలి.

*త్రిపురారం. ప్రభాత వార్త:*

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయోత్సవంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి మాట్లాడుతూ అర్హులైన పేదల సంక్షేమం,అభివృద్ధి కొరకు ప్రభుత్వ ప్రాధామ్యా లైన కార్యక్రమాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అందరి సహకారంతో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలన న్నారు. అనంతరం వివిధ విభాగాల్లోఉత్తమ సేవలందించిన సిబ్బంది రమేష్( పారిశుద్ధం ), ప్లాంటేషన్ వర్కర్( లచ్చయ్య) వజ్రమ్మ ( వన సేవక్ ) సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్యామల, పంచాయతీ కార్యదర్శి కోడి రె క్క రాజేందర్, ఉపాధి హామీ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ సూర్యపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు

*తుంగతుర్తి.నవంబర్ 26. ప్రభాతవార్త*

ఉద్యమాల గడ్డ సూర్యపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చే యాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంటింటా సిపిఎం పార్టీ.ప్రచారం చేస్తూ 29వ తేదీన జరిగే గొప్ప బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలుపాల్గొని విజయవంతంచేయాలని కోరారు సిపిఎం పార్టీ నమ్మిన సిద్ధాంతంతో నిరంతరం ప్రజల కోసం పోరాడుతూ ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో ఉద్యమాలను నిర్వహిస్తూ పాలకుల యొక్క ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని అన్నారు కష్టజీవుల హక్కుల కోసం బడుగు బలహీన వర్గాల ప్రయోజనాల కోసం ఈ దేశంలో ఉన్న రాజ్యాంగాన్ని కాపాడాలని సిపిఎం పోరాడుతుందని అన్నారు ప్రజల పక్షాన నిలబడి



పోరాడే సిపిఎం పార్టీని ఆదరించాలని ఈ సందర్భంగా 29వ తేదీన జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు సీనియర్ నాయకుడు ఓరుగంటి అంతయ్య మండల కమిటీ సభ్యులు ముత్తయ్య యాదగిరి సోమయ్య ప్రభాకరు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగాన్ని అందించిన మహామేధావి

*తిరుమలగిరి నవంబర్ 26 ప్రభాతవార్త.*

దేశాన్ని ఎలా పరిపాలించుకోవాలో మార్గదర్శిగా రాజ్యాంగాన్ని అందించిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల షామిలి మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం లో తెలంగాణ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాజ్యాంగం దినోత్సవం సందర్బంగా పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుడని అవమానించిన అధైర్య పడకుండా చదువుకొని గొప్ప మేధావిగా ఎదిగి దేశ పరిపాలనకు కావలసిన సూచనలు సలహాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మానియుడని చెప్పారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాగంటి అనసూయ రాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.నరేష్, పేరాల వీరేష్, సుంకర జనార్ధన్, మూల అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, అంబేద్కర్ పాల్గొన్నారు.

# ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీలపై జాగ్రత్తలు వహించాలి

*సూర్యాపేట నవంబర్ 26 ప్రభాతవార్త:*

నేటి ఆధునిక యుగంలో సాంకేతిక పరమైన ఆర్థిక లావాదేవీలు పెరిగిపోయాయని ప్రతి ఒక్కరు ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీలపై జాగ్రత్తలు వహించాలని ఎస్బిఐ బ్యాంక్ నల్గొండ జిల్లా ఏవో ,డి జీఎం వినోద్ కుమార్ సింహ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కిరాణం ఫ్యాన్సీ మర్చంట్ లో ఎస్బిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత వివరాలను ఓటీపీ నెంబర్లను అపరిచితులకు ఎట్టి పరిస్థితులలో సమాచారం అందజేయవద్దన్నారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీల్లో భాగంగా పాస్వర్డ్ తరచూ మార్చాలని వినియోగదారుడి ఐడి పాస్వర్డ్ లేదా పిన్ ఎప్పుడు బహిర్గతం చేయవద్దన్నారు. అపరిచితులు తెలియని వ్యక్తులు పంపించే ఎలాంటి యాప్ను డౌన్లోడ్ చేసుకోవద్దు




అన్నారు. మనకు తెలియకుండానే ఏదైనా లావాదేవీలు జరిగితే వెంటనే యూపీఐ సేవలను తక్షణమే నిలిపివేయాలన్నారు. తక్షణమే 1930 సైబర్ క్రైమ్ కు సమాచారం అందజేయాలన్నారు. ఎస్బిఐ బ్యాంకు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బ్యాంకు ఖాతాదారుల అనుమానాలను, సమస్యలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వై ఉపేంద్ర భాస్కర్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేతిరెడ్డి రంగారెడ్డి ,సెక్రెటరీ ఎస్కే అబ్దుల్లా బ్యాంకు ఖాతాదారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

*.. తుంగతుర్తి.నవంబర్ 26 ప్రభాతవార్త*

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్నందున అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రార్థన సమయంలో విద్యార్థుల చేత రాజ్యాంగం యొక్క ప్రవేశికను సామూహికంగా చదివించారు. అనంతరం రాజ్యాంగం యొక్క అవగాహన గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ తో పాటు పలువురిని జ్ఞాపకం చేసుకుని వారి సేవలను కొనియాడారు. ఈ మేరకు మండల పరిధిలోని మంచతండ గ్రామపంచాయతీలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ ప్రవేశిక పటణం కావించారు.



అనంతరం గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

*మోతె.. నవంబర్ 26, ప్రభాతవార్త.*



.మండల పరిధిలోని నావ ్వవరం పిఎసిఎస్, మావి ్ళ్ళ గూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ సంఘమిత్ర మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైత ˇలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ధాన్యం కాంటాలు వేగవంతం చేయాలన్నారు. మండలంలో 24 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, అందులో 16 కేంద్రాలలో సన్న ధాన్యం, 8 కేంద్రాలలో దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. రైతులు కొనుగోలు కేంద్రాల లో ధాన్యం విక్రయించి రూ.500 బోనస్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య, రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోతవం

*మోతె.. నవంబర్26, ప్రభాతవార్త..*

మండల వ్యాప్తంగా 75 వ,భారత రాజ్యాంగ దినోత్సవం ను మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి తహసి ల్దార్ సంఘమిత్ర ,ఎంపీ డీవో ఆంజ నేయులు పూల మాలవేసి నివాళులర్పించారు. అనం తరం వారు మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు ,జాతులు, కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు , ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు




# థాయిలాండ్ పర్యటించిన ఉపాధ్యాయులను రక్షించడం కోసమేనా దురుసు ప్రవర్తన

### జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పలు జర్నలిస్ట్ సంఘాల నాయకులు

*సూర్యాపేట నవంబర్ 26 ప్రభాతవార్త :*

జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ కుమార్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని జర్నలిస్టు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న విద్యాశాఖ అధికారి కార్యాలయానికి కొంతమంది విలేకరులు వెళ్ళారు. ఏమి రాసుకుంటావో రాసుకో పో.! మీపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటూ బెదిరింపులకు దిగడమే కాకుండా ఆఫీస్ నుంచి బయటికి వెళ్ళు అనే విధంగా ప్రవర్తించారు. ఇదే విషయమై పలువురు జర్నలిస్టులు డీఈఓ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వినతి పత్రం ఇచ్చారు. పత్రిక విలేకరులకు ఇన్వెస్టిగేషన్ కథనాలు రాసే స్వేచ్ఛ లేదా అని, ఇలాంటి అధికారులు వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులకు దిగడం సరికాదన్నారు ఈ సంఘటనపై జర్నలి సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వజ్జ వీరయ్య యాదవ్,ఐతగాని రాంబాబు గౌడ్,ఎస్. సైదులు,బంటు కృష్ణ, శ్యామ్ సుందర్ రెడ్డి, పాల్వాయి జానయ్య,బ్రమ్మచారి,శిగ సురేష్ గౌడ్, శ్రీనివాస్, మోత్కూరి మధు,రామకృష్ణ,నాగరాజు,ఎరుకల సైదులు గౌడ్,రాంబాబు (బాచి),మామిడి శ్రావణ్,వెంకన్న,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

*తుంగతుర్తి.నవంబర్ 26. ప్రభాతవార్తా*



జ్యాంగ పలాలు సమాజంలోని పేద బడుగు బలహీన వర్గాలకు అందించాలని లక్ష్యంతోటే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలు కన్నారని మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోరాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు వర్గీకరణ ను అడ్డుకోవడం సరికాదన్నారు. అంబేద్కర్ ఆశయానికి మాలలు తూట్లు పొడిచేలా వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఈరోజు జిల్లాల వారిగా ఉమ్మడి జిల్లా లో జనాభా దామాషా ప్రకారం ఎస్సీలలో వర్గీకరణ చేయాలని ఎస్సీ సామాజిక వర్గంలో మాదిగలు 12 శాతం మాత్రమే ఉన్నారని ప్రకారమే మాదిగలకు వాటి ప్రకారమే12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులతో పాటు చింతకుంట్ల చింతయ్య. బొంకూరీ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సన్మానం

*మద్దిరాల /నవంబర్ 26:ప్రభాతవార్త :*

తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన కొమ్ము వెంకన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల ఆవిలమల్లు యాదవ్ నుమంగళవారం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణరెడ్డి పచ్చిపాల వెంకన్న యాదవ్ కొమ్ము అంజయ్య మాన్సింగ్ బిక్షపతి తీగల వెంకన్న సీతారాములు,సుధాకర్ రెడ్డి, పరాల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు



## గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

తుర్కపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధియే ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం ఇంద్ర నగర్ గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ అయిన ఇంద్రనగర్ కు ఎన్ ఆర్ ఈజీఎస్ నుండి 20 లక్షల రూపాయల వ్యయంతో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయయోత్సవాల్లో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్ , యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రుణమాఫీ కానీ రైతులకు త్వరలో మాఫీ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల



ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని నిరూపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు, మాజీ సర్పంచ్ వెలగల వెంకటేశ్వర్లు, గంధ మల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జికంల ఎల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సదల లలిత కనకయ్య, కనకయ్య, ఆవుల అశోక్, కలకుంట్ల కుమార్, మోర బిక్షపతి, రావుల ధనుంజయ, సికోటి కిషన్ ,గుర్రాల ప్రశాంత్, పిట్టల లక్ష్మణ్, సదల నర్సింలు, మల్లపు రాములు, సదల రమేష్, మోర వరదేష్, దొంతుల నరసింహ, గ్రామస్తులు పాల్గొన్నారు

## అంగన్వాడీ బిల్డింగ్ కు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య

రాజాపేట, నవంబర్ 26 ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో నూతన అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు.అంతకు ముందు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్మికులకు జాతీయ ఉపాధి హామీ పథకంలో వందరోజులు పూర్తి చేసుకున్న వృద్ధులకు సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయవత్సవాలలో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అందులో



భాగంగా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, బల్ల యాదేశ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు ప్రజా ప్రతినిధులు ,అధికారులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికి సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు

## స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం మండల విద్యాధికారి రఘురాం

మోటకొండూర్, ప్రభాతవార్త నవంబర్ 26

స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యా అధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి అన్నారు. శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాం రెడ్డి ప్రథమ పుత్రుడు కంది శశిధర్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారి కుమారుడి జ్ఞాపకార్థంగా పాఠశాల అభివృద్ధి కోసం పదివేలరూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యా అధికారి కేతిరెడ్డి రఘురాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఫౌండేషన్,స్వచ్ఛంధ సంస్థల సేవలు అవసరం అని అన్నారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు ఆర్థిక సహాయం అందించడం హర్షనీయమన్నారు. .మండల వ్యాప్తంగా ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలకు మా సహకారం ఉంటుదని అన్నారు



. కవి ,గాయకులు చేయుత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాం రెడ్డి మాట్లాడుతూ మోటకొండూరు ప్రభుత్వ పాఠశాలలో 250 మందికి పైగా విద్యార్థులు ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు .పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు, ప్రైజ్ మనీ ,అందజేస్తామని తెలిపారు.శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాం రెడ్డి మాట్లాడుతూ మా కుమారుడు చదివిన ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా భారత సంవిదాస్ ,జన జాతీయ గౌరవ దివాస్ ముగింపు వేడుకలు

తుర్కపల్లి ,నవంబర్ 26 ప్రభాతవార్త

ఆదివాసి స్వతంత్ర సమరయోధుడు భగవాన్ శ్రీ బిర్సా ముండా జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జెన్ జాతీయ గౌరవ దివాస్ ముగింపు వేడుకలు, భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా, రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.. అనంతరం పాఠశాల విద్యార్థులు వివిధ ఆదివాసి గిరిజన తెగల సాంప్రదాయాల దుస్తులను ధరించి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కోట భాగ్యలక్ష్మి ,లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్, ఉపాధ్యాయులు దేస శ్రీనివాసచారి, పెద్ది బిక్షమయ్య ,వలుగుల సతీష్ కుమార్ ,దూదిపాల జ్యోతి, చింతలపూడి విశ్వేశ్వరరావు, శ్రీరామ్మట్ల మాధురి, బొాశెట్టి విష్ణు, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ ,ఆదరాసు పల్లి వెంకటలక్ష్మి, మండల గిరిజన నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన ఓటర్ల పై అన్ని పార్టీల నాయకులతో సమావేశం

తుర్కపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన ఓటర్ల పై అన్ని పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోవు ఎన్నికలకు సంబంధించి సప్లమెంటరీ ఓటర్ లిస్ట్, కొత్తగా నమోదైన ఓటర్ల వివరాల గూర్చి అన్ని పార్టీల నాయకులతో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, కార్యాలయ సూపరిండెంట్ జే వినోద్ రెడ్డి, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు






## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాలలో డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం రాజ్యాంగం లోని ప్రవేశిక ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అంబటి శోభారాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా అత్యున్నత మైనటువంటి రాజ్యాంగం అని రాజ్యాంగ ప్రవేశికలో అంశాలు మన భారత రాజ్యాంగం సారాంశాన్ని తెలియజేస్తాయని, రాజ్యాంగ ఆశయాలు ప్రతి ఒక్కరు ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, నవీన్, రోజా రమణి, సత్య సిద్ధార్థ ని, చంద్రారెడ్డి, సతీష్, నవనీత, సునీత, మధు ,నవనీత, అరవింద్, రమేష్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రాజపేటలో ఆర్డీవో కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలు

రాజాపేట, నవంబర్ 26 ప్రభాతవార్త.



రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, గురుకుల పాఠశాలలోని ఇంటింటి సర్వేను మంగళవారం ఆర్డీవో కృష్ణారెడ్డి బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా భుజించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం నిర్వహణ సాగుతున్న విషయాన్ని పిల్లల ద్వారా రిజిస్టర్లు తనిఖీ చేసి కనుక్కున్నారు. విద్యాబోధన పాఠశాల నిర్వహణ ఆయన విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకొని సంతోషం వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. గురుకుల పాఠశాలలోని ఇంటింటి సర్వేను ఆయన తనిఖీ చేశారు. ఆర్డిఓ వెంట తహసీల్దార్ దామోదర్ ఇతర అధికారులు ఉన్నారు.

## పల్లకి సేవతో ఏకాదశి నగర సంకీర్తన

రాజాపేట, నవంబర్ 26 ప్రభాతవార్త

కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం రాజపేట మండలంలో పలు గ్రామాలలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. రాజపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో, రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేట లో గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, బెజగం చంద్ర శేఖర్ ,, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, బిజ్జాల నర్సింలు, భరత్, గంగిశెట్టి శివశంకర్, మా శెట్టి శ్రీనివాసులు, పెంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మొదటగా ఉసిరి, బిల్వ వృక్షం కింద దీపారాధన చేసి శివుడికి అభిషేకం నిర్వహించారు.



# వైభవంగా కోటి దీపోత్సవములు, దీప ప్రార్ధనలు

*మేళ్లచెరువు నవంబర్ 26 ప్రభాతవార్త*

శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో,, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం కార్తీక మాసోత్స వములు, ఏకాదశి కార్యక్రమాలో్ల భాగంగా కోటి దీపోత్సవ ములు, దీపప్రార్ధనలు, ఆకాశ దీపోత్స వములు, అభిషేకములు,హారతులు, కార్తీక పారాయణములు, దైవ నామస్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు అంగరంగ వైభంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో చాగంరెడ్డి శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,



శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర ్మ, నరగిరినాధుని రంగభట ్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని పలువురు నాయకులు అన్నారు. మ ంగళవారం ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని, సంక్షేమ పథకాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారులు చేపట్టిన పాదయాత్ర హుజూర్ నగర్‌కు చేరుకున్న సందర్భంగా స్థానిక తొలిదశ, మలిదశ ఉద్యమకారులు వారిని స్వాగతించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడు తూ తెలంగాణ కోసం అమరులైన కుటుంబాలను, ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. దేశ స్వాత ంత్ర్యం, నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు అందిస్తున్న విధంగా పింఛన్లు అందించాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ఉద్యమకారులకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 250 గజాల ఇంటిస్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల కుటుంబాల విద్యార్థులకు ఉచిత కార్పోరేట్ విద్య, వైద్య సౌకర్యం కల్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలిదశ



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామా అంజిరెడ్డి, పిడమర్తి లింగయ్య, యూసుఫ్ షరీఫ్, శైలేందర్, మండారి గోవర్ధన్, సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, యాకయ్య, ముత్తినేని వెంకటేశ్వరరావు, మేకల నాగేశ్వరరావు, జుట్టుకొండ వెంకటమ్మ, గోపు చెలీనమ్మ, పొనుగుపాటి వెంకటేశ్వరరావు, శిల్ప శ్రీను, పారేపల్లి నర్సి ంహారావు, చింతలపూడి ఉమామహేశ్వరరావు, గోపనబోయిన వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, కెఎల్ఎన్.రావు, ముస్కుల చంద్రారెడ్డి, అఖిల, సాయిగౌడ్, కందిబండ గోపాలకృష్ణ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాగం లక్ష్యాలు, ఆశయాల సాధనకు కృషి చేయాలి

## - సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త*

భారత రాజ్యాగం లక్ష్యాలు, ఆశయాల సాధనకు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు. భారత రాజా ్యంగ ఔన్నత్యాన్ని, విలువలను ప్రతి ఒక్కరు గౌరవించాలని దేశంలో ఏ వ్యవస్థ మనుగడకైనా రాజ్యాంగమే ఆధారమన్నారు. పౌరులు తమ హక్కులకు భంగం కలిగినప్పుడు రాజ్యాంగంలో పేర్కొన ్న విధంగా న్యాయ స్థానాల ద్వారా రక్షణ పొందుతున్న విషయం గుర్తు చేశారు. ప్రపంచ దేశాల్లోకెల్లా అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగమేఅని పేర్కొన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ ముసాయిదాకమిటి ద్వా రా రాజ్యాంగ రచన ప్రారంభమై రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులలో పూర్తి చేయడం జరిగిందన్నారు. రాజ్యాంగం యొక్క ప్రవేశిక సర్వ సత్తాక సామ్య వాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర లక్ష్యాలతో పని చేస్తుందన్నారు. న్యాయం అందించే న్యాయమూర్తులకు, న్యాయ వాదులకు రాజ్యాంగమే దిక్సూచి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా



న్యాయమూర్తులు ప్రవేశికలో పొందుపరిచిన న్యాయ అంశాలను, లక్ష్యాలను చదివించి న్యాయవాదులతో, కక్షిదారులతో ప్రతి జ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ ్య, నట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, గోపాలకృష్ణమూర్తి, చెనగాని యాదగిరి, కుక్కడపు నర్సి ంహారావు, జుట్టుకొండ సత్యనారాయణ, నగేష్ రాథోడ్, కాకునూరి ప్రదీప్తి, రేణుక, దీపిక, సంధ్య, లతీఫ్, అంజయ్య, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాస్, నాగార్జున, శంకర్‌నాయక్, వెంకటేష్‌నాయక్, సైదా హుస్సేన్, రామలక్ష్మారెడ్డి, మీసాల అంజయ ్య, నరే ష్, నాగూర్ బాషా, మోహన్, రమేష్, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ మహిళ కబడ్డీ కెప్టెన్ గా శృతి ఎంపి.

*నేరేడుచర్ల నవంబర్ 26 ప్రభాతవార్త*

ఉస్మానియా యూనివర్సిటీ మహిళా జట్టు కెప్టెన్ గా నేరడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ నగర్ కు చెందిన తమ్మిశెట్టి శృతి ఎంపికైంది, శృతి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించింది, పాఠశాల బాలికల జాతీయ కబడ్డీ పోటీల్లో, అసోసియేషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నది, ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ విద్యానగర్‌ఆంధ్ర మహిళ సభ ఆర్ట్స్ సైన్స్ కాలేజీలో విద్యనభశిస్తుంది, తమిళనాడు రాష్ట్రంలోని కరికిడి ఆలగప్ప యూనివర్సిటీలో ఈనెల 29 నుండి డిసెంబర్ 2 వరకు నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళా కబడ్డీ పోటీలలో ఉస్మానియా యూనివర్సిటీ జట్టుకు కెప్టెన్ గా ఎంపికైంది, శృతి ఎంపిక పట్ల నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు



బట్టు మధు, పి ఈ టి రవి లతోపాటు ఉపాధ్యాయులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

# గురుకుల విద్యార్థిని శైలజ మృతి విచారకరం

*నేరేడుచర్ల నవంబర్ 26 ప్రభాతవార్త*

ి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురై 25 రోజులుగా వెంటిలేటర్ మీద ప్రాణాలతో కొట్టుమిట్టాడిన గిరిజన గురుకుల విద్యార్థిని శైలజ మృతి చెందడం విచారకరమని హుజూర్ నగర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ అన్నారు, కేసీఆర్ పాలనలో గురుకులాలు ఒక భూతల స్వర్గంగ పిల్లలు అమ్మఒడిలోఉన్నట్టు గా పదిలంగా ఉండేవారని అన్నారు, గత బిఆర్ఎస్ పాలనలో కలుషితమైన ఆహారం తిని ఏ విద్యార్థి కూడా ఏ గురుకులంలో ఆసుపత్రిలో మృతి చెందాలేదని పేర్కొన్నారు, గురుకుల పాఠశాలల విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండామృతి చెందకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఈ సమావేశం లో కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, జీలకర్ర రామస్వామి, పెరుమాళ్ళ సతీష్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## హుజూర్ నగర్ వార్త

# ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు నవంబర్ 26 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనే యస్వామి ఆలయంలో, ప్రియాన గర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం ఏకాదశి కార్తీక మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా హనుమా చాలీసా పారాయణములు, తమలపాకులతో సహస్రనామ అర్చనలు, అభిషే కములు, హారతులు, దీపోత్స ములు, దీప పూజలు, ఆకాశ దీపోత్స ములు, దైవ నామస్మరణ భజనలు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ, కార్తీక అర్చనలు, విశేష పూజలు అత్యం త ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, హనుమా వేషధారణ భక్తులందరికీ ఆకట్టుకునా ్నయి. ఈ కార్య క్రమాల్లో శెట్టి రాజకుమార్, సు దర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య తోపాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ నిధులతో అన్ని గ్రామాలు అభివృద్ధి

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు నవంబర్ 26 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని 14 గ్రామ పంచాయితీల పరిధిలోగల అని ్న గ్రామాలలో మంగళవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర కార్యక్రమాల్లో భాగంగా అన్ని గ్రామాల్లో రైతులకు పశువుల కొష్టాల నిర్మాణ పనుల ను, వాన నీటి సంరక్షణ గుంతలను, ఇంకుడు గుంతలను, వ్యవసాయ భూముల్లో రోడ్ల మరమ్మతులు, నిర్మాణములు, వ్యవసాయ భూముల్లో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలో్ల పాల్గొన్న ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో అన్ని గ్రామాలు, రైతులు, కూలీలు, వ్యవ సాయ భూములు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఉపాధి హామీ నిధుల ద్వారా నిరుపేద కూలీలకు చక్కటి జీవనోపాధి లభిస్తుందన్నారు. వంద రోజులు ప నులను కొనసాగించిన 23 మంది ఉపాధి హామీ కూలీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, కన్నెకంటి శైలజ, చాగంరెడ్డి గోవి ందరెడ్డి, అల్లుగబెల్లి సందీప్‌రెడ్డి, అశ్వని, కృష ్ణవేణి, రాంబాబు, బోయనాయక్, అరుణ, వీరయ్య, వెంకటరెడ్డి, పవన్‌కుమార్, మోషిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, సునీత, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్యామ్‌కుమార్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు, అన్ని గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వన సంరక్షకులు, మేట్‌లుతోపాటు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# హరిత మొక్కల నరికివేతపై బిజెపి నేతల ఆగ్రహం

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త

విద్యుత్ వైర్లకు అడ్డు వస్తున్నాయని చెప్పి హరితహారంలో ప్రతిష్టాత్మకంగా నాటి పెంచిన మొక్కలను జెసిబి యంత్రాల సహాయంతో అక్రమంగా తొలగించడం సరికాదని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి నాయకులు మంగళవారం అటవీ క్షేత్ర స్థాయి అధికారికి విన్నవించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు దూడల భిక్షం, మండల పార్టీ అధ్యక్షులు చినుకని మల్లేశం మాట్లాడుతూ విద్యుత్ వైర్ల కింద నాటిన మొక్కలను వైర్లకు తగులుతున్నాయని, చెట్ల కొమ్మలను కట్టాల్సింది పోయి ఎలాంటి అనుమతులు లేకుండా పంతంగి స్టేజి నుంచి అంకిరెడ్డిగూడెం స్టేజి వరకు యంత్రాల సహాయంతో చెట్లను పూర్తిగా తొలగించి కలపను విక్రయిస్తున్నారన్నారు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి రోడ్లకు ఇరువైపుల ఉన్న పచ్చని వృక్షాలను కాపాడాలని



కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల జంగయ్యగౌడ్, కట్ట కృష్ణ, పబ్బు వంశీ, ఉష్కాగుల నాగరాజు, అంతటి నరేష్, చింతపల్లి వినయ్‌రెడ్డి, బండ శేఖర్, బొంగు రాజు, బొమ్మల రాజు, జమ్ముల చందు తదితరులున్నారు.

# సిపిఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయండి

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో డిసెంబర్ 15,16,7 తేదీల్లో నిర్వహించతలపెట్టిన సిపిఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో సిపిఎం మండల, మున్సిపల్ కమిటీల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బండారు నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల కాలంలో జిల్లాతో పాటు చౌటుప్పల్ ప్రాంతంలో ఎ ర్రజెండా నీడన చేపట్టిన ఉద్యమాలను ఈ మహాసభల్లో సమీక్షించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, బూర్గు



కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు బీర్క సంజీవరెడ్డి, తడక మోహన్, రాయగిరి కృష్ణయ్య, గోపగోని లక్ష్మణ్, దండ అరుణ్‌కుమార్, శ్రీను, ఉష్కాగుల రమేష్, పల్లె మధుకృష్ణ, ఎండి.ఖయ్యూం, ఎండి.రేష్మా, రొడ్డ సోని, బత్తుల దాసు, పల్లె శివ, బోదాసు వెంకటేశం, ఆనగంటి రాజు, బొడ్డు రాజు, బత్తుల లక్ష్మయ్య, తిగుళ్ల శ్రీను తదితరులున్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నియోజకవర్గ ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్ అధ్యక్షతన మంగళవారం స్థానిక జయశ్రీ గార్డెన్స్‌లో 20 వార్డుల కమిటీలు, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న పంచాయతీ, ఎంపిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, ఓబిసి



సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్, కౌన్సిలర్లు బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె బలక్రిష్ణ, సందగళ్ల సతీష్, నాయకులు పందుల రాజేష్, కళ్లెం దయాకర్‌రెడ్డి, మొగుదాల రమేష్‌గౌడ్, బొబ్బిళ్ల మురళి, కేతరాజు అచ్చయ్య, బొంగు జంగయ్యగౌడ్, చింతల సాయిలు, రమేష్, సుర్కంటి రాంరెడ్డి, దేప రాజు, చెరుకు లింగస్వామి, ఎస్.కె.జానీ బాబు, ఆవుల ఏసు తదితరులున్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త

భారత రాజ్యాంగం ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వలిగొండ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి డా॥బిఆర్.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మథకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు పొందాలన్నారు. రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత నేటి పౌరులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, నాయకులు బోదుల నర్సింహ, ఆరుట్ల యాదయ్య, బోదుల భిక్షపతి, పస్తం గంగరాములు, ఊదరి గణేష్, దళిత సంఘాల నాయకులు బోయ లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి, బోదుల రామచంద్రం, పుర్రు శంకరయ్య, ఆరుట్ల నరేష్, ఊదరి రాకేష్, బోదుల మహేష్ తదితరులున్నారు.

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



చౌటుప్పల్ మండల ఎమార్పీఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ 75వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బోయ రామచంద్రం, ఊదరి వెంకటేష్ మహాజన్, తుర్పుంటి యాదయ్య, కట్టెల లింగస్వామి, ఊదరి శ్యామ్‌సుందర్, ఆరుట్ల లింగస్వామి, ఊదరి యాదయ్య, బద్రి గాలయ్య, చింతకింది సతీష్‌కుమార్ తదితరులున్నారు.

## పీపల్‌పహాడ్, యనగంటితండాల్లో ఉచిత వైద్య శిబిరాలు

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్, యనగంటితండాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా॥జయంత్ ఆధ్వర్యంలో 250 మంది చిన్నారులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.లింగారెడ్డి, కె.కళాసాగర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.







## ఆలయాల అభివృద్ధి కోసం నిరంతర కృషి

### మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ మార్కండేయ దేవస్థాన ఆవరణలో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను మంగళవారం మున్సిపల్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రధాన ఆలయాలను సిసి ఆవరణలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, కాటమయ్య గుడి, ఇలా అన్ని ప్రధాన ఆలయాలను ఇప్పటి వరకు సిసి ఆవరణలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి, కాలనీ వాసులు గోశిక వినయ్, గోశిక రవి, గోశిక పురుషోత్తం, ఆలయ ధర్మకర్తలు గోశిక అంజయ్య, గోశిక భస్కార్, కర్నాటి శ్రీశైలం, గోశిక ప్రభాకర్, గోశిక నర్సింహ, గోలి శ్రీనివాస్, బత్తుల సుదర్శన్, గంజ దాసు తదితరులున్నారు.

# భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం సుర్కంటి అనురాధ-మధుసూదన్‌రెడ్డి కుమార్తె జోషికారెడ్డి జన్మదినం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, చింతల సుధాకర్‌రెడ్డి, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కదారి నర్సింహ, కుంటల శశికాంత్, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహ, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి తదితరులున్నారు.

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా 6వ రోజు మంగళవారం అంబటి శేఖర్‌బాబు, పూర్ణిమ దంపతుల కుమారుడు మనస్విని హావిష్‌లు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ, సన్నిదాన గురుస్వాములు ఉప్పునూతతల నర్సింహ, వెనగోని మహేష్‌గౌడ్, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాములుగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్ సాగర్ తదితరులున్నారు.

## బస్ డిపో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.

*మోత్కూర్ నవంబర్ 26 ప్రభాతవార్త*

మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం నాడు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో అడ్మిటేషన్ అధికారి (ఏ ఓ) జగన్ మోహన్ ప్రసాద్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య మాట్లాడుతూ మోత్కూరు లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకోలేక తమ చదువులను ఇంటర్మీడియట్ వరకే స్వస్తి చెప్పవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అదే విధంగా ఇక్కడ ఆర్టీసీ డిపో లేకపోవడం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సరైన రవాణా మార్గం లేక తమ చదువులను పదోతరగతి వరకే అర్ధాంతరంగా ముగిసుందన్నారు..ఇక్కడ డిగ్రీ, డిపో ఏర్పాటు చేసినట్లయితే మోత్కూరు తో పాటు, గుండాల, ఆత్మకూరు (ఎం) అడ్డగూడూరు, దేవరుప్పుల, నార్కట్ పల్లి, మండలాల ప్రజలకు విద్యార్థులకు మంచి సౌకర్యం గా ఉందని తెలిపారు. ఈ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ డిపో ఏర్పాటు కై ఇటీవల సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ఏ.ఓ.జగన్ కు ఇచ్చి డిగ్రీ డిపో ఏర్పాటు కు కృషి చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పినట్లు శ్రీనివాస్ గౌడ్ నర్సయ్య తెలిపారు



## వ్యవసాయ కూలీలకు జీవన భృతి ఇవ్వాలి.

*మోత్కూర్ నవంబర్ 26 ప్రభాత వార్త*

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం, జీవన భృతి క్రింద రూ 12000 రూపాయలు ఇవ్వాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ...... గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనుల మీద అధారపడ్డ, వ్యవసాయ కూలీలు గ్రామాలలో సరియైన పనులు దొరుకక, పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లలేక అర్ధాకలితో జీవిస్తున్నారని, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, భరించలేని విద్యా, వైద్యం ఖర్చులు



వ్యవసాయ కూలీల జీవనవిధానం పై తీవ్ర దుష్ప్రభావం చూపిస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి తమ ఎన్నికల మానిఫెస్టోలో వ్యవసాయ కూలీలను గుర్తించి వారికి జీవన భృతి క్రింద, రూ 12000 లు చెల్లిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని కోరారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం చేసి, వారిని కార్మికులుగా గుర్తించి భవననిర్మాణ కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డును కూడ ఏర్పాటు చెయ్యాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి

### బర్రె సుదర్శన్ ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

*భువనగిరి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త :*

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ అన్నారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఇంకా ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ లపై దాడులు జరుగుతున్నాయని, కేంద్రంలోని పాలకులు భారత రాజ్యాంగానికి విరుద్ధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని,తెలంగాణ రాష్టంలోని ప్రతి పల్లెలో వెనుకబడ్డ ఎస్సీ ఎస్టీ లపై అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు.



## రాజ్యాంగం స్ఫూర్తి మాకు శాసనసభలో స్థానం.

*మోత్కూర్ నవంబర్ 26 ప్రభాతవార్త.*

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తి మాకు శాసనసభలో ఈ అవకాశం బడుగు బలహీన వర్గాలకు లభించిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ అన్నారు మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు అనంతరం మోత్కూర్ గెస్ట్ హౌస్ లో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నాలాంటి బడుగు బలహీన వర్గాలకు శాసనసభలో ప్రజలు ఓటు హక్కును ఉపయోగించుకొని ఎన్నుకున్నారని ఒక పేద కుటుంబానికి వచ్చిన నాకు ఈ అవకాశం లభించడానికి రాజ్యాంగం రచించిన అంబేద్కర్ సృష్టికర్త అని కొనియాడారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైల సోమిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య పన్నాల శ్రీనివాస్ రెడ్డి బద్దం నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ఉద్యమకారుల మహాపాదయాత్రను విజయవంతం చేయాలి:

*బీబీనగర్ నవంబర్ 26, ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమకారుల మహాపాదయాత్రను విజయవంతం చేయాలని మండలం ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో కరీంనగర్ నుండి వేములవాడ వరకు జరిగే మహా పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై అనేక ఉద్యమాలు పాల్గొని ఆత్మ బలిదానాలు పోలీసులకు కేసుల బారిన పడిన వెనుకబడిన కుటుంబాలకు గత రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేక పోయిందని అన్నారు. ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణ ఉద్యమకారులను ప్రస్తుత ప్రభుత్వం గుర్తించాలని, కాంగ్రెస్ పార్టీ మనీ పేస్టోలో పెట్టిన విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ధరావత్ చంద్ర భాను, నాయక్ జిల్లా అధికారం సోమారం శంకర్, మద్దూరి జంగయ్య, మొగిలిపాక సత్తయ్య, ఉట్ల యాదగిరి పాల్గొన్నారు





## భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి

### బర్రె సుదర్శన్ ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

*భువనగిరి రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త :*

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ ఫలాలు





దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ అన్నారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఇంకా ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ లపై దాడులు జరుగుతున్నాయని, కేంద్రంలోని పాలకులు భారత రాజ్యాంగానికి విరుద్ధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని,తెలంగాణ రాష్టంలోని ప్రతి పల్లెలో వెనుకబడ్డ ఎస్సీ ఎస్టీ లపై అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు.


## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం.

*మోత్కూర్ నవంబర్ 26 ప్రభాతవార్త.*



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పైల సోమిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ గొల్లపల్లి వెంకటయ్య పన్నాల శ్రీనివాసరెడ్డి ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు మెంట సురేష్ కూరేళ్ల శ్రీరాములు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి.

*తుంగతుర్తి.నవంబర్ 26. ప్రభాతవార్తా*

జ్యాంగ పలాలు సమాజంలోని పేద బడుగు బలహీన వర్గాలకు అందించాలని లక్ష్యంతోటే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలు కన్నారని మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోరాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు వర్గీకరణ ను అడ్డుకోవడం సరికాదన్నారు. అంబేద్కర్ ఆశయానికి మాలలు తూట్లు పొడిచేలా వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఈరోజు జిల్లాల వారిగా ఉమ్మడి జిల్లా లో జనాభా దామాషా ప్రకారం ఎస్సీలలో వర్గీకరణ చేయాలని ఎస్సీ సామాజిక వర్గంలో మాదిగలు 12 శాతం మాత్రమే ఉన్నారని ప్రకారమే మాదిగలకు వాటి ప్రకారమే12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులతో పాటు చింతకుంట్ల చింతయ్య. బొంకూరీ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి,

*భువనగిరి, నవంబరు 26 ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు రైతుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి రైతులకు వెంటవెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు, సన్న రకం కు బోనస్ డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు, మహబూబ్ నగర్ రైతు సదస్సు లోపు రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహాన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై పలు సూచనలు జారీ చేశారు, వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఈనెల 30వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించు రైతుల పండుగను విజయవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. దీనిలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ మరియు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమగ్ర కుటుంబ సర్వే, డాటా ఎంట్రీ, ప్రజాపాలన కళా యాత్ర పై సమీక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## డిసెంబర్ లోనే కొత్త రేషన్ కార్డులు..

## ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య

*ప్రభాతవార్త బొమ్మలరామారం నవంబర్ 26:*

డిసెంబర్ మాసంలోనే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ,ప్రభుత్వం మంజూరు చేయనుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో 10 లక్షల రూపాయలు నిధులతో సిసి రోడ్డు పనులను, 11 కోట్ల 30 లక్షల రూపాయలతో యావపూర్ నుండి తూముకుంట వరకు బీటీ రోడ్డు, పనులను పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకి 25 రోజులలోనే 18 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంనిది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనత అని ఆయన అన్నారు. డిసెంబర్ మాసంలోనే ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని బొమ్మలరామారం అంటేనే తనకు సెంటిమెంట్ తో కూడిన బంధం ఉందని ఆయన అన్నారు. పదేళ్ల రాష్ట్రాన్ని పాలించి ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులు మళ్లీ ఇప్పుడు దీక్షా దివాస్ అనే పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రజల్లోకి వస్తున్నారని కేటీఆర్ చేస్తున్న దీక్షా దీక్షా దివాస్ కాదని దివాలా కోర్ దివాస్ అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన కార్యకర్తలకు భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, రాజేష్ పైలట్, శ్రీరాముల నాయక్, మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు సునీత, రాజు నాయక్, గట్టయ్యా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి శ్రీహరి నాయక్, హేమంత్ రెడ్డి, జంగారెడ్డి, చీరసత్యనారాయణ, శంకర్ నాయక్, వెంకటేష్ గౌడ్, తునికి మహేష్, నాశమైన వెంకటేశం, స్వామి నాయక్, రెడ్డి నాయక్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# అమృత్ సరోవర్ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్..

**ఇందిరా మహిళా శక్తి, ఉపాధి హామీ భరోసా కార్యక్రమాలపై అవగాహన..**

**కొనుగోలు కేంద్రాల నుండి రైతులకు ఇబ్బంది కలిగితే సహించేది లేదు..**

**భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్..**

*నూతనకల్... నవంబర్ 26 ప్రభాతవార్త.*

అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని శంభుని చెరువు వద్ద నిర్వహించిన కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హాజరయ్యారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి హాజరైన మహిళా సంఘం సభ్యులు, ప్రజలతో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం కలిగిన దేశం మన భారతదేశం అని, కుల, మత, బేధాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం కల్పించినటువంటి మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన, గౌరవించాల్సిన బాధ్యత మనందరికీ ఉన్నదని తెలిపారు. అనంతరం మహిళా శక్తి కార్యక్రమంలో అమలు చేసే పథకాలను గురించి మహిళలకు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధి హామీ పనిలో భాగంగా 100 రోజులు పని పూర్తి చేసిన వారిని, నూతనకల్ గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని, ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలిగిన సహించేది లేదని హెచ్చరించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ నమోదు చేయాలని, క్యాబ్ ఎంట్రీలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, కొనుగోలు చేసిన ధాన్యానికి వచ్చే మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల చొప్పున ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను మద్దతు ధరతో పాటే రైతు ఖాతాలో పడేటట్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు జాగ్రత్త వహించాలని, లేనట్లయితే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిడిఆర్డిఓ అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారి మురళి బాబు, ఏపీఓ శ్రీరాములు, ఏ పి యం రమణాకర్, ఎంపీ ఓ శశికళ, పంచాయితీ కార్యదర్శి శర్మ, మహిళలు, రైతులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## శోభాయమానం .. రుద్రయాగ మహోత్సవం

*భూదాన పోచంపల్లి, ప్రభాతవార్త :*

హైద్రాబాద్ అల్కాపురి, ఆర్కే పురంలో గల విద్యాశక్తిపీఠం ఆధ్వర్యంలో కార్తీకమాస రుద్ర యాగ మహోత్సవంలో భాగంగా వేదపండితులచే మహా న్యాసపూర్వక సేత రుద్రాబిషేకం, రుద్రపారాయణం, నీరాజన మంత్ర




పుష్పం కార్యక్రమాలు మంగళవారం వైభవోపేతంగా జరిగాయి. అనేక మంది భక్తులు శ్రీస్వామి వారి సేవలో పాల్గొని తరించారు. శ్రీవిద్యాశక్తిపీఠ వ్యవస్థాపకులు నారాయణం చక్రవర్తిశర్మ పర్యవేక్షణలో వైదిక ఆచార్యులుగా శనగల ఫణిశర్మ అర్చకులుగా వ్యవహరించారు. అర్చకుల మంత్రోచ్ఛరణాలకు భక్తులు తన్మయత్వంతో పులకరించిపోయారు. కార్యక్రమంలో భారత్ సేవా సహాకార ఫోరం చైర్మన్ జ్వరాజ్ శ్రీనివాస్, వజ్జ సుధాకర్‌శర్మ, దడిగం రామ్ సుధాకర్‌శర్మ, నిరంజన్ దేశాయ్, రామడుగు రాంబాబు శర్మ, ఉప్పల అనిల్‌కుమార్ దంపతులు, హరిహర రుద్రవీణ ప్రింట్ అండ్ ఎలక్ట్రా నిక్ మీడియా చైర్మన్ వుప్పల బాలసుబ్రహ్మణ్యశర్మ, రాయప్రోలు రాఘ వశ ర్మ, కొణికి రాఘవేంద్రశర్మ యాంకర్ శిల్పికా, అర్పిత, సాయికిరణ్‌శర్మ, తే జ, రాకేష్, సురేష్, లలిత, మంజుల, శివ, లక్ష్మీ కళ్యాణి, శైలజ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బత్తుల

*మాడుగులపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త :*

మండలం తోపుచర్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సంద



ర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, రాష్టం అభివృద్ధి చెందుతుందన్నారు. కేవలం ఒకే సంవత్సరంలో ఏక కాలంలో 2 లక్షల రుణ మాఫీ చేసిన ఏకైక రైతు ప్రభుత్వం అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. రానున్న కాలంలో ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి నేతృత్వంలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకుడు స్కైలాభ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు, గడ్డం వేణుగోపాల్ రెడ్డి, చింత కాయల సతీష్, ఆర్‌సి రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు మంగా యాదయ్య, గౌని నిరంజన్, ఎంపీటీసీలు కనకారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ప్రజానాట్యమండలి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

.సూర్యాపేట నవంబర్ 26 ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవన్లో జరిగే ప్రజానాట్యమండలి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవన్లో పట్టణ కార్యవర్గ సమావేశానికి హాజరై మాట్లాడుతూ కళ కళ కోసం కాదని కలకాసుల కోసం కాదని కల ప్రజల కోసమని చాటి చెప్పి భారతదేశంలోనూ తెలంగాణలోనూ జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలను వెన్నుదన్నుగా నిలిచింది తెలంగాణ ప్రజానాట్యమండలి అని అన్నారు. దేశంలోనూ మెజారిటీ ప్రజల వ్యవసాయ ఆధారంగా జీవిస్తున్నారని అలాంటి వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మూడు నెలల చట్టాలు తెచ్చి వ్యవసాయని కార్పొరేటీకరణ చేసేందుకు ప్రయత్నించగా వామపక్ష రైతులు సంఘాలు ప్రజా కళాకారుల బలమైన ఉద్యమం నడిపి ఎన్డీఏ కూటమి పుట్టలను తిప్పికొట్టగా జాతికి దేశ ప్రధాని క్షమాపణ చెప్పి కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను సంహరించుకునేలా చేయడంలో ప్రజా కళాకారుల పాత్ర ఎంతో ఉత్తమమైనదని కొనియాడారు. రేగట్టి లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి భూరా వెంకటేశ్వర్లు, శ్యామల అశోక్ కుమార్, పేంద్ర కృష్ణ, ది కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత.


.నూతనకల్. నవంబర్ 26 ప్రభాతవార్త.



.మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన గాజుల లచ్చమ్మ ఇటీవల మృతిచెందగా తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఒక క్వింటా బియ్యాన్ని మంగళవారం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బయ్య వీరయ్య, మాజీ రైతుబంధు కో ఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, మాజీ వార్డ్ సభ్యులు బయలింగయ్య,గాజుల ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు వెంకన్న, సీనియర్ నాయకులు గాజుల అమృతయ్య,మల్లయ్య, రమేష్,సుందరయ్య,విజయ్, సైదులు,వెంకటేశ్వర్లు,ఏసోబు, నరేష్,బొడ్డు లక్ష్మయ్య,బంటు వెంకన్న,భయ్య పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

మోతె.. నవంబర్ 26 ప్రభాతవార్త.



. సిపిఎం సూర్యాపేట జిల్లా 3వ మహాసభల సందర్భంగా ఈ నెల 29వ తేదీన సూర్యాపేట గాంధీ పార్కులో జరుగు బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని బుర్కా చర్ల, విబలాపురం గ్రామాలలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ. కమ్యూనిస్టు పార్టీల పోరాటాలు లేకుంటే పాలకవర్గాలు భూస్వాముల కార్పొరేట్ల బడా పెట్టుబడిదారుల అనుకూల విధానాల అవలంబిస్తూ ప్రజలను దోపిడీ చేస్తాయని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ ప్రజలపై భారాలను మోపుతూ అంబానీ ఆదాని లాంటి బహుళ జాతి సంస్థలకు, వేలాది కోట్లు ప్రజాధనాన్ని కట్టబెడుతున్నారని విమర్శించారు. మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ఉపసంహరించుకోవాలని మోడీ అండతో ఆదాని దొల్ల కంపెనీల బాగోతం అవినీతి చరిత్ర మరొకసారి బయటపడిందని ఆదానిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని. రైతు రుణమాఫీ రైతు భరోసా వెంటనే అమలు చేసి, ఐకెపి కేంద్రాల్లో దాన్యాలని కొనుగోలు చేసి రైతుల ఖాతాలో సకాలంలో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. రైతులకు 500 రూపాయల బోనస్ అన్ని రకాల ధాన్యాలకు ఇవ్వాలని కోరినారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో పోరాటాలని రూపొందించడానికి సూర్యాపేట జిల్లా సిపిఎం మహాసభలు వేదిక కానున్నాయని అందులో భాగంగా ఈ నెల 29న సూర్యాపేట గాంధీ పార్కులో జరుగు బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ,చర్లపల్లి మల్లయ్య,కొండరాములు,గుగులోతు కృష్ణ,సిపిఎం సీనియర్ నాయకులుమక్కాలచ్చ య్యమహిళా శాఖ కార్యదర్శి రెడ్డిమల్ల ఇందిర,దామర్ల మాణిక్యమ్మ, ములుకూరి మణెమ్మ,ధరావత్ రామ్మూర్తి, ధరావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వరసిద్ధి వినాయక దేవాలయ 14వ వార్షికోత్సవం

- ప్రత్యేక పూజలు చేసిన దేవాలయ కమిటీ, భక్తులు

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని కోదాడ రోడ్డులో గల శ్రీవరసిద్ధి వినాయక దేవాలయంలో 14వ వార్షికోత్సవం ఉత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మూల విరాట్ అయిన వరసిద్ధి వినాయక స్వామికి గోక్షీరం, అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, గణపతి పూజ, మంత్ర పుష్ప నీరాజనం కార్యక్రమా లు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పశ్య శ్రీనివాసరెడ్డి, గుండా రమేష్, ఓరు గంటి నాగేశ్వరరావు, తండు సైదారత్నం, మాశెట్టి అనంతరాములు, ఎర్రంశెట్టి పిచ్చయ్య, పారేపల్లి సత్యనారాయణ, జెష్టవేణి సత్యం, కొమ్ము శ్రీనివాస్, ఎం.ఎస్. ఎన్.రాజు, గుండా శ్రీనివాస్, ఏలూరి రాంబాబు తదితర భక్త బృందం పాల్గొన్నారు.

# మాలల ఆత్మగౌరవ సింహగర్జన జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త



డిసెంబర్ 1న హైద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల ఆత్మగౌరవ సింహగర్జన సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని మాల మహానాడు(పి.వి.రావు) నియోజకవర్గ అధ్యక్షులు కొలపూడి యోహాన్ కోరారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ గతంలో హు జూర్‌నగర్ నియోజకవర్గంలో నియమించిన మాల మహానాడు కమిటీలు ఐక్యంగా కృషి చేసి జన సమీకరణతో సభను విజయవంతం చేయాలని అన్నారు. ఎస్సీ ఎ.బి.సి.డి వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాలలంతా అభిప్రాయ భేదాలు మాని ఐక్యంగా ముందుకు నడిచి తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన అన్నారు.

# బాచిమంచి గిరిబాబు ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనాలి


హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా, నాయకునిగా, మాజీ వార్డు సభ్యుడిగా పనిచేసి అకాల మరణం చెందిన బాచిమంచి గిరిబాబు మొదటి వర్ధం తి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొని కార్యక్రమాని న్ని విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు కోరారు. పార్టీ అభివృద్ధి కోసం పని చేసి అమరుడైన బాచిమంచి గిరిబాబు వర్ధంతి కార్యక్రమం వారి నివాసగృహం వద్ద నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ 75వ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు వ్యాసరచన, చిత్రలేఖనం, మానవహారం కార్యక్రమాలు నిర్వహించి అనంతరం రాజ్యాంగ దినోత్సవం యొక్క ఆవశ్యకతను విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌కె.రెహానాబేగం, ఉపాధ్యాయినిలు ఉమ, స్వాతి, సునిత, సబిహా, తాబెరా, ఫర్హత్, పుష్పరాణి, ఉషారాణి, నాగరాణి, స్వప్న, దివ్య, రవళి, శైలజ,మృదుల, జకియా, నసీమా, షబానా, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాపై అఖిలపక్ష సమావేశం

నేరేడుచర్ల, నవంబర్ 26 ప్రభాతవార్త

నేరేడుచర్లమండల ఓటరు జాబితాపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అఖిల పక్ష సమావేశాన్ని మంగళవారం ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ పంచాయతీల వారీగా అనుబంధం ఓటరు జాబితా తాయరీ, నవీకరణ కోసం జారీచేయబడిన సర్క్యులర్ పై సమావేశంలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో రాజకీయ నాయకులు బాలా వెంకటేశ్వర్లు, ఇంజమూరి వెంకటయ్య, సిరికొండ నాగేశ్వరరావు, విజయ్, నాగిరెడ్డి, రామకృష్ణ, సైదులు పాల్గొన్నారు



# భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి

చింతలపాలెం (ప్రభాత వార్త) నవంబర్ 26 :



భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు..మంగళవారం మండల కేంద్రంలోనీ జెడ్పీహెచ్ఎస్ పాఠశా లలో రాజ్యాంగము ఆమోది ంచుకొని నేటితో 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు..అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగం మీద అవగాహన కల్పించారు. అందరి చేత రాజ్యాంగ పీఠికను చదివించారు. విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని, ఉత్తమ పౌరులుగా తయారు కావాలని ,అప్పుడే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది దీ.నారాయణరావు ,పెండెం శ్రీనివాస్, శ్రీనివాసాచారి ,సురేష్, పద్మావతి ,షాహీన్ బేగం, ఫాతిమా జ్యోతి పాల్గొన్నారు .

# రాజపేటలో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు

రాజాపేట నవంబర్ 26 ప్రభాతవార్త,

రాజాపేట మండల కేంద్రంలోని అతి పురాతన మహిమాన్విత సకల దేవత నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్తీకమాసం ఏకాదశి చివరి మంగళవారం పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. ఆలయ శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ స్వామివారి వ్రత పూజల్లో పాల్గొన్న దంపతులకు ఆలయ పక్షాన పుర్తిగా ఉచితంగా పూజా సామాగ్రి అందజేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించగా రఘునాథపురం గ్రామం చెందిన అర్చక స్వాములు శేఖర శర్మ పంతులు వ్రత పూజలను ఆరంభించారు. వచ్చిన భక్తులకు ఆశీర్వచనం చేశారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నాళ్ళ శేఖర్, మా శెట్టి శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, గంగిశెట్టి శివశంకర్, పెంట సత్యనారాయణ, భరత్, బిజ్జాల నర్సింలు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. నమిల కేదారి నరసమ్మ దంపతులు నరేష్, నిఖిత దంపతులు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పక్షాన నమిల కేదారి నరసమ్మ దంపతులకు సత్కారం చేసి కృతజ్ఞతలు చెప్పారు. శ్రీ సత్యదేవుని పల్లకి సేవ ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారి నామస్మరణతో గ్రామమంతా మార్మోగింది. కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనులు ఆలయ నిర్వాహకులకు కృతజ్ఞతలు చెప్పారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం, రాజేశ్వర్, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, బల్ల దామోదర్, నంగునూరు రాజేశ్వర్, మాజీ ఎంపీపీ ఊట్కూరు మాధవి రాములు గౌడ్, పబ్బోజు రాధమ్మ, పెద్ది సంతోష్ మార్త జగదీశ్వర్, బుడమ సత్యనారాయణ చెట్లపల్లి శ్రీధర్ తదితరులు ఉన్నారు



## భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

దేశ సమైక్యత, సమగ్రత, లౌకికవాదానికి ప్రతీకగా నిలిచిన భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు.26 నవంబర్ 1949 నా భారత రాజ్యాంగం ఆమోదించిన సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ అమలు దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అత్యంత ఆదర్శంగా అనుకరించే మన రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, సమ సమాజ స్థాపన ధ్యేయంగా సామాజిక న్యాయం కొరకు రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని అధికరణలను తూచా తప్పకుండా మనందరం



పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్, సహాయక గణాంకాధికారి దివ్యా రెడ్డి, ఏపీవో శ్యామల, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శులు కూడదెక్క రాజేందర్, అవినాష్, శ్యాంసుందర్ రెడ్డి, కార్యాలయ ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పులిపాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ అమలు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదయ్య, స్వామి, దశరథ్ నాయక్, శ్రీనివాస్, రూప్సీ, నీలిమ, తిరుపతమ్మ,విజయలక్ష్మి తదితరులున్నారు.

## దత్తాత్రేయ స్వామికి బుసిరెడ్డి ప్రత్యేక పూజలు.

త్రిపురారం. ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి,శ్రీ వినాయక స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బు సిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు రాయవరపు రామ్మూర్తి, మేడారపు వెంకయ్య లు సాదరంగా ఆహ్వానించి, ఆలయ మర్యాదల తో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనను దత్తాత్రేయ విగ్రహ దాత రాయవరపు సరిత సైదులు కుమారుడైన ఉదయ్ కాశీ క్షేత్రం నుండి దత్తాత్రేయ స్వామి విగ్రహాన్ని తీసుకువచ్చి ఇక్కడ ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆలయ నిర్మాణానికి సహకరించిన ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనుము ల శ్రీనివాస్ రెడ్డి, భరత్ రెడ్డి, అనంతరెడ్డి, కర్ర జానకి రామ్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి, నగిరి వెంకన్న, దిలీప్ రెడ్డి, రాంరెడ్డి, కృష్ణారెడ్డి, సజ్జన్, శ్రీనివాస్ రావు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వెంకట్రాం రెడ్డి మృతి

. త్రిపురారం. ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు, అభ్యుదయకవి, అధ్యాపకులు, పాత్రికేయులు చల్లబ ట్ల వెంకటరామిరెడ్డి(58) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాయని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతదేహం పై పలువురు పూలమాల లేసి నివాళులర్పించారు.తెలంగాణ స్వరాష్ట్ర సహకారంలో భాగంగా నిర్వహించిన ధూంధాం కార్యక్రమంలో ప్రధాన భూమిక పోషించడంతోపాటు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఆవశ్యకతను వెలుగెత్తి చాటారు. జీవితాంతం తాను నమ్మిన సిద్ధాంతాలతో రాజు లేని పోరాటం చేసిన ఆయనను పలువురి కి ఆదర్శప్రాయుడయ్యారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు

## తోపుచర్ల గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం

మాడుగులపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త



: మండలంలోని తోపుచర్ల గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి మంగళవారం నాడు భూమిపూజ కార్యక్రమం లో పాల్గొన్న, మిర్యాలగూడ శాసన సభ్యులు లక్ష్మా రెడ్డి, డి సి సి అధ్యక్షులు శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మాడుగులపల్లి మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, పి జె ఆర్, ఎమ్ పి డి ఓ, తిరుమల స్వామి, పంచాయతీ రాజ్ డి ఈ, పంచాయతీ రాజ్ ఏ ఈ మధు, ఏ పి ఓ, ఏ పి ఎమ్ చంద్ర శేఖర్, తోపుచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

.త్రిపురారం. ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గిరిజన మినీ బాలికల గురుకుల పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పనకు తమ వంతు కృషి చేస్తానని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం పాఠశాల సందర్శించిన ఆమె మండల విద్యాధికారి రమావత్ రవినాయక్ తో కలిసి పాఠశాలలోని వంటగదిని, వంట సామాగ్రి, మరుగుదొడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణపై నిర్వాహలకు పలు సూచన చేసి పరిసరాల పరిశుభ్రతతో పాటు శు చి, శుభ్రత, నాణ్యత ప్రమాణాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థుల కందించాలన్నారు.ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ దివ్యా రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులుభారతి, ఉపాధ్యాయునిలు తదితరులున్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

త్రిపురారం. ప్రభాతవార్త:

మండలంలోని కామారెడ్డి గూడెం విద్యుత్ ఉప కేంద్రంలో మరమత్తు పనుల దృష్ట్యా ఈనెల 27న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ ఆ దావత్ బాలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉపకేంద్రం పరిధిలోని కామారెడ్డి గూడెం, కంపాలపల్లి, కొణతాలపల్లి, జి అన్నారం, దుగ్గేపల్లి, బృందావనపురం, మునగబాయి గూడెం, పూసలపాడు, లక్ష్మీపురం తదితర గ్రామాలకు సంబంధించిన గృహ, వాణిజ్య, కార్యక్రమాల వినియోగదారులందరూ సిబ్బందికి సహకరించాలన్నారు.

## ముమ్మరంగా డేటా ఎంట్రీ పనులు.

త్రిపురారం. ప్రభాతవార్త:



సామాజిక న్యాయమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇటీవల నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. మంగళవారం ఆమె స్థానికంగా జరుగుతున్న డేటా ఎంట్రీ పనులను పరిశీలించి, డే టా ఎంట్రీ పనులను పారదర్శకంగా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. మండలంలోని 114 ఈబీ ల ద్వారా ఎన్యు మరే టర్లు సేకరించిన ఇంటింటి సమగ్ర సమాచారాన్ని పూర్తి పారదర్శకంగా పూర్తి చేయడంలో భాగంగా సర్వే చేసిన సుమారు1 3,650 కుటుంబాల సమాచారంలో ఇప్పటివరకు సుమారు 40 శాతం పనులను పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట ఎంఈఓ రామావత్ రవి నాయక్, సహాయ గణంకా అధికారి దివ్యా రెడ్డి, ఏపీవో శ్యామల తదితరులున్నారు.

## గరిడేపల్లి లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

గరిడేపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త

:గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం,ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకంలో భాగంగా రూపు వాటర్ హార్వెస్ట్ స్ట్రక్చర్ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రప టానికి పలువురు అధికా రులు, నాయకులు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిప్పూర అంజన్ రెడ్డి,జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ ఆశ రమేష్,తాసిల్దార్ కవిత,ఎంపీడీవో సరోజ,ఏపీ ఓ సురేష్,టిపి శిరీష,పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు,మండల పరిషత్,గ్రామపంచాయతీ,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

